అపోస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక

రాజమండ్రి, (1915)

Record no. 770

Apōstaluḍaina Paulu Rōmiyulaku vrāsina patrika

Rājamanḍri, (1915)

Record no. 770

అపోస్తలుడైన పౌలు రోమియులకు వ్రాసిన పత్రిక.- రాజమండ్రి : శ్రీ మనోరమా ముద్రాక్షరశాల, (1915).

56 p. ;18 cm.

Record no. 770

Apōstaluḍaina Paulu Rōmiyulaku vrāsina patrika.- Rājamaṇḍri : Śrī Manōramā Mudrākṣaraśāla, (1915).

56 p. ;18 cm.

Record no. 770

ప్రశస్తులైన పౌరాణికులకు
వ్రాసిన పత్రిక

Sl.no. 422

Acc no. 10662 ~~770~~

"Love thy God and thy neighbour as thyself"

THE EPISTLE OF PAUL TO

ROMANS.

Telugu verse



TRANSLATOR

RAJAH M. BHUJANGA

Bahadur, Zamindar

CHRISTMAS 1

Price As. 2.

✝

అపోస్తలుఁడైన పౌలు రో[illegible]
వ్రాసిన పత్రిక

సీ. యేసునిదాసుఁడై యెసఁగి యపోస్తలుఁ డగుటకు నాహూతుఁడైనవాఁడు 1-7
నీశువార్తకయి ప్రత్యేకింపఁబడినవాఁడైన పౌలుఁడు రోమయందున్న
విమలులుగా నుండఁ బిలువంగఁబడిన యీశుని ప్రియులకు నెల్ల శుభముఁ బల్కి
వ్రాఁయు నీయది యస్మదీయ జనకుఁడైన యీశునుండియుఁ బ్రభు యేసునుండి
కృప సమాధానమును మీకు నెసఁగుఁ గాత
యీశుఁడు స్వపుత్త్రుఁడును మన యేలికయును
నైన క్రీస్తుని విషయమై యా సువార్త
మున్నుగాఁ దనప్రవక్తల మోముబలన.

చ. ప్రతిన యొనర్చె నిర్మలపు వ్రాతలయందు దల క్రీస్తు వెన్నఁ గా
స్వతనువుఁ బట్టి దావిదుని సంతతిఁగా మృతులందు భూయ ఉ
త్థితుఁడగుటన్ శుభాత్మ పరిదీపిత శక్తినిఁ బట్టి యీశుస
త్సుతుఁడును గా నిరూపణముతోఁ దనరారుచు నుండె నెంచఁగన్.

గీ. ఇతని యాఖ్యనిమిత్తమై యెల్లజనులు
విశ్వసన మొందునట్లుగ వీనిద్వార
మున దయ నపోస్తలుత్వము బొందినార
మీరలును వారిలో నున్నవార లగుచు.

క. యేసుని వారై యుండుటకై [1] సంహూతులయి యుంటిరి మరన్ మీ వి 8
శ్వాసము సర్వజగంబున వ్రాసిం బ్రచురంబు సేయఁబడుటం గనుచున్.

---

1 పిలువఁబడినవారు.

క. తొల్లియె నే నొప్పఁగ1 మీ । యెల్లరికారణముచేత నేసు మొగమునన్
జెల్లింపుచుంటి దేవుని । కల్లన విశ్వాసనుతుల నానందమునన్.

చ. అను వగు నేమొ యెట్లయిన నడ్డొకయింతయు లేక యుండ దే 9
వుని మదిఁ బట్టి నా కిపుడు పొల్పుగ మీకడ కేగుదేఱ నం
చును నుతులందు నెల్లపుడు సొంపుగ నాతని వేఁడుకొంచు జ్ఞ
ప్తిని నిడుచుంటి మి మ్మెనరఁ డెం పొకయింతయు లేక యుండఁగన్.

క. దీనికి నాతనితనయుని । దైనట్టి సువార్తవిషయ మై నాయాత్మన్ 10
నేను నుతించెడుదేవుం । డే నాకున్ సాక్షి యగుచు నెసఁగుచు నుండెన్.

ఉ. ఒండొరులం గను న్మనకు నుండెడు విశ్వాసనంబుచేత నా 11
నొండొరుచేత నాదరణ మొందఁగ నౌ నని స్థైర్య మొప్ప మీ
రుండఁగ నౌనటంచు దయ నొప్పగు నాత్మవరంబు మీ కిడన్ 12
దండిగ మిమ్ముఁ జూడఁగ నెవం దగఁ గోరుచునుంటి నెంతయున్

సీ. సోదర్యులార యన్యులలోన ఫల మొందినట్లు మీలో నెద్దియయిన ఫలముఁ 13
జేకొన నెంచి యనేకపర్యాయము లెంచితి మీకడ కేగుదేఱ
నైన నిందనుక నాకడ్డంకి చేకూర మీ రిది తెలియంగఁ గోరుచుంటి
హెల్లెనీయులకుఁ బదితరులకును జ్ఞానులకు నేను మూఢాత్ములకును బుషిని 14
గాన నాశక్తి కొలఁది రోమానివాసు 15
లకును మీకు సువార్తను బ్రకటపరుప
సిద్ధపడితి సువార్తకై సిగ్గుపడెడు 1|
నట్టివాఁడను గా నేల యనఁగ వినుఁడు.

గీ ఎదను నమ్మినవానికి నెల్ల మొదట
యూదునికి హెల్లెనీయుని కొనర రక్ష

1 మీయందఱి

గలుగఁ జేయుట కది దేవుఘనత గల్గు
శక్తి యై యొప్పుచుండె నేచాప మనిన. 17

గీ. నీతిమంతుఁడు నమ్మికచేతఁ బ్రదుకు
ననులిఖితరీతి విశ్వాసమునఁ గ్రమమున
నమ్మకము గల్గునటు దేవునాయము దాని
యందుఁ జక్కఁగ బయలు చేయఁబడుచుండె.

గీ. నిజము దుర్నీతిచే నడ్డునృతతిభక్తి 18
హైన్యమందును దుర్నీయందు దేవు
నలుక పరలోకమున నుండి వెలుపలికిని
నెసఁగ బుచ్చంగఁ బడుచుండె నేటి కనఁగ. 19

చ. తెలియఁగ శక్య మెయ్యదియొ దేవునిఁ గూరిచి యెద్ది వారిచెం
తల విశదత్వ మొందె నది దైవము స్పష్టముఁ జేసె వారికిం
గలయఁగ నెంచఁగా నతని కాన నశక్యము లైనలక్షణం 20
బులు విశదంబు లౌ నగుటఁ బొందిరి వారు1 నిరుత్తరత్వమున్.

వ. ఆలక్షణంబు లెయ్యవి యనం దదీయంబగు నిరంతరశక్తియు దేవత్వంబును
జగదావిర్భావంబు మొదలుగ నిర్మింపంబడు వస్తుజాలంబు ననునవి.

క. మఱియును వారలు దేవుని । నెఱిఁగియు దేవునిఁగ గారవింపరు తగ మే 21
లెఱిఁగి నుతింపరు గాని । వరనిజ భావములఁ గనిరి వైయర్థ్యంబున్.

ఉ. వారి వివేకశూన్య మతిధ్వాంతమయత్వము నొందె జ్ఞానవి 22
స్తారులమంచుఁ జెప్పికొన సాగుచు బుద్ధివిహీను లైరి దే
వోరుమహత్త్వమున్ క్షయము నొందునరాండజకీటతిర్యగా 23
కారపువిగ్రహంబులుగఁ గల్పనఁ జేసిరి యక్కృతంబులన్.

1 సమాధానములేమి

క. వారు తమయెదదురాశల। తీరున నొండొరులు నైజదేహ మవమతిం 24
దారుకొనఁ జేయ దేవుఁడు। వారల నపవిత్రరీతిపాలుగఁ జేసెన్.

క. దేవునిసత్య మసత్యము।గా వారలు మార్చి సృష్టికర్తకుఁ బ్రతిగా 25
సేవించిరి సృష్టమ్మున్। దేవుం డాకల్పము స్తవనీయుండామేన్

శా. కానన్ దేవుఁడు వారిఁ దుచ్ఛతర మాకాంక్షం బడంజేసి యో 26
షానర్హాం బగుకృత్యముం గొని తదర్హాంబుం దదీయాంగనల్
మానన్ సాగిరి స్త్రీలయందుఁ దగుధర్మం బాపి యప్పూరుషుల్ 27
పూనన్ సాగి రవాచ్యకర్మములఁ దాముం బూరుషశ్రేణితోన్.

గీ. తగినఫలమును దమదగుతప్పునకును
గనుచు నన్యోన్యమొందిరి కామబాధ
మఱియు వారలు స్వీయ మా మనసునందుఁ 28
దా విడఁగ నొల్లకుండిరి దేవునకును.

సీ. కాన దేవుఁ డకృత్యకార్యముల్ సేతకు భ్రష్టచిత్తమునకు వారి నొసఁగె
నట్టివా రఖిలంబు లైన1దుర్న్యయలోభదౌష్ట్యాసహనములఁదవిలి మిగుల 29
నరవధ, కలహ, మత్సర.వైర,పూర్ణు లైకొండెకాండ్రపవాదకులును దేవ 30
వైరయుక్తులు నహంకారులు హింసకుల్ గర్వోక్తులును దుష్టకల్పకులును
తల్లిదండ్రుల కవిధేయత యవివేక
మొప్పువారును మాటను దప్పువారు 31
మఱియు ననురాగవిరహితాత్మకులు నిర్ద
యాంతరంగులు నై యుండి రట్లుగాన.

క. ఈరీతి పనులఁ జేసెడు। వారల్ చావునకుఁ దగినవా రనుదైవో 32
దారన్యాయవిధానము। వా రెంతయు నెఱిఁగియున్నవారయ్యు నొగిన్

క. వదలక వానిం జేసెద। రది మాత్రమె కాక వానియభ్యాసము నిం
పొదవం జేసెడు వారల। 2ముదమున నంగీకరించి పొదలుదురు నుఁడీ.

1 దుండగము, లోభము, దుర్మార్గము, ఓర్వలేమి 2 సంతోషముతో

— రెండవయధ్యాయము. —

శా. కానం దీర్పరి వైనయోమనుజుఁడా కాంచంగ నీవెవ్వఁడే 1
నైనన్ మంచిదె యుత్తరం బొసఁగలేవై తీవు పైవానికిం
దేనిం గూరిచి తీర్పు సేయుదువొ దానిం గూర్చి యొంచంగ నీ
వే నేరం బొనరించువాఁడ వని తీర్పిచ్చుచున్నావుగా.

ఉ. ఏలయనంగఁ దీ ర్పొసఁగు నీవె యొనర్చుచు నుంటి గాదె యా
లీలను నట్టికార్యములు లెస్స రచించెడు వారిపై1 జగ 2
త్పాలునితీర్పు సత్యమును బట్టినదే యని మాకెఱుంగ నౌ
నోలిని నేరముల్ సలుపు చుండియుఁ దీర్పులు సేయుమానవా. 3

సీ. తప్పించికొందును దైవంబు తీర్పని యెంచుచు నుంటివే యీవు మదిని
కావొ దేవునియనుగ్రహము మాఱ్మనసొంద నిన్నుఁ బ్రేరించుచున్నదనుచు 4
నరయక తదనుగ్రహైశ్వర్యసహనముల్ పృథుశాంతియుఁ దృణీకరింతువొక్కొ
నీదుకాఠిన్యంబు నీదుమా ర్పొందని యంతరంగంబును ననుసరించి 5
దేవదేవునిన్యాయ మౌతీర్పు బయలు
పరమనుగ్రదినంబునఁ బరఁగ నీవె
యుగ్రతను సమకూర్చుకొంచున్నవాఁడ
వతఁ డొసఁగు నెల్లరకుఁ దత్క్రియాయోగ్యఫలము. 6

క. ఓపికచే సత్కార్యము। లాపాదింపుచును మహిమ యక్షయత ఘన 7
తోపాధి వెదకువారికిఁ। జేపట్టి యతండు నిత్యజీవన మొసఁగున్.

గీ. భేదము లొనర్చుచును సత్యవాదమునకు 8
లోఁబడక దుర్నీతికి లోఁబడియెడు
వారిపైకిఁ దదుగ్రభావంబు మఱియు
రౌద్రభావంబు [illegible]ను నిర్బంధ్యముగను

1 జగములేలువాఁడు

గీ. ఎపుడు దుష్కార్య మొనరించు నెల్లమనుజు
నాత్మకును మున్నుగాఁగ యూదాఖ్యునకును
హెల్లెనీయునికింగూడ నెంచ శ్రమము
వేదనయుఁ గల్గుచుండును విదితముగను.

గీ. ఎపుడు సత్కార్య మొనరించు నెల్లమనుజు 10
నాత్మకును మున్నుగాఁగ యూదాఖ్యునకును
హెల్లెనీయునికింగూడ నెంచ మహిమ
ఘనత యధికసమాధానమును లభించు.

వ. దేవునికి పక్షపాతము లేదు 11

గీ. ధర్మశాస్త్రము లేక పాతక మొనర్చు
జనులు నశియింత్రు ధర్మశాస్త్రంబు లేక
ధర్మశాస్త్రము గల్గి పాతక మొనర్చు 12
జనులు తీర్పొందుదురు ధర్మశాస్త్రరీతి.

ఉ. దేవుని కాత్మయందు గణుతింపఁగ లే దొకపక్షపాతమున్
దైవము వీక్షణంబునకు ధర్మపుశాస్త్రము నాలకించువా 13
రేవిధి నీతిమంతులుగ నెన్నికఁ గాంచరు ధర్మశాస్త్రపుం
ద్రోవఁ జరించువార యనూనముగా నిలఁ గాంతు రెన్నికన్.

సీ. స్వాభావికత ధర్మశాస్త్రహీనాన్యులు1 ధర్మశాస్త్రప్రోక్తకర్మములను 14
రచియింతురేని వారలు ధర్మశాస్త్రవిహీనులైనను దమ కెంచఁ దామె
ధర్మశాస్త్రముక్రియఁ దనరుచుండిరి వారిహృదయసాక్షియు సాక్ష్య
[మిచ్చుచుండఁ 15
దచ్చింతనము లొకదానిపై నొక్కటి తప్పు మోపుచు నుండఁ దప్పులేద
యని వచింపుచుండఁగను ధర్మశాస్త్రంపు

1. ధర్మశాస్త్రమునఁ జెప్పిన విధానములను

సార మాత్మహృదయసరణి వ్రాసి
యున్నయట్లు చూపుచున్నారు దేవుఁడు 16
నానువార్తరీతి ననుసరించి

శా. యేసుక్రీస్తుమొగంబునన్నరుల పై యే రహస్యంబులన్
వాసిం బూని విమర్శమున్ జరుపువ్వారంబునం దిద్దినం
బై సాగుం దగ నీవు యూదుఁడని యాఖ్యం బూని యద్దేవునం 17
దే సమ్యగ్గతి ధర్మశాస్త్రగతిచే నేపారుచున్నావు గా

గీ. తన్మనమెఱింగి ధర్మశాస్త్రంబుఁ గఱచి 18
మెచ్చుచుంటివి గద నీవు మేలివాని
జ్ఞానరూపంబు మఱియును సత్యరూప 19
మై యొసఁగుధర్మశాస్త్రము నంది యుండి.

ఉ. త్రోపను జూపువాఁడ వెనుగ్రుడ్డితనంబు వహించువారి కే
నే వెలుగైతి ధ్వాంతమున నేగెడువారికి శిక్షకుండ నే 20
నే పరబుద్ధిశూన్యులకు నెంచఁగ బాలుర కేనె యొజ్జనం
చీవె కరంబు ధైర్యము వహింపుచు నుందువుగాద నీవె యై

సీ. పెఱవారికిని బోధఁగఱపెడునీవె నీ కంచితరీతి బోధించుకొనవె 21
వలదు చౌర్యం బని పలుకుచుండెడునీవె చరియింపుచుండెదే చౌర్యవృత్తి
వ్యభిచార మొనరింప వల దని చెప్పుచు జారత్వమును నీవె సల్పుచుండె 22
విగ్రహంబున1 రేప వెలయంగఁ జూచెడు నీవె పోవుచునుండె కోవెలలకు
ధర్మశాస్త్రమునం దేపు దాల్చునీవె 23
దైవమును జుల్కఁ జేసెదె దానిమీఱి
వ్రాయఁబడినట్లు మిమ్మును బట్టియె కద 24
దేవుపే రన్యులకడ నిందింపఁబడుట.

1. అసహ్యము.

ఉ. నీ వలధర్మశాస్త్రసరణిన్ జరియించిన సత్ప్రయోజనం 25
బై వెలుఁగొందు సున్నతియు నయ్యది సున్నతిగాక పోయెడున్
నీ వలధర్మశాస్త్రసరణిన్ దిగనాడినఁ గాన సున్నతిం
దావహియించ నట్టిఁడును1 ధర్మవిధుల్ దగఁ బూని యున్నచోన్.

ఉ. సున్నతి లేకయుండినను సున్నతి గల్గినమానవుండు గా 26
నెన్నఁబడుం గదా మఱియు నెంచి స్వభావముఁ బట్టి చూడఁగా 27
సున్నతిలేక ధర్మగతి చొప్పడఁ బూనినలేఖనంబునున్
సున్నతియున్ గలాఁడ వయి సాం పగుధర్మము మీఱు నీకునున్

వ. తీర్పుం దీర్చకుండునే

గీ. బాహ్యమున యూదుఁ డైనట్టివాఁడు గాఁడు 28
యూదుఁడు శరీరమున వెలి నున్నయట్టి
సున్నతియుఁ గాదు సున్నతి యెన్న మదిని
యూదుఁ డైనట్టిమనుజుఁడే యూదుఁడు మఱి 29

గీ. మానసిక మయి సున్నతి మదినె జరుగుఁ
గాని లేఖనములచేతఁ గల్గ దట్టి
వానికిఁ బొగడ్త మనుజులవలనఁ గాదు
కలుగు చుండును దేవునివలన నెంచ.

1. న్యాయమార్గము

మూఁడవయధ్యాయము.

చ. అతిశయ మేమి యూదునికి నట్లయినన్ ఫల మేమి గల్గు సు 1
న్నతివలనన్ సమస్తకరణంబులయం దధికత్వమే జగ 2
త్పతివచనాళిచేయఁబడెఁ బాయక యూదులకున్ వశంబుగా
క్షితిఁగలకొంద ఱౌజనులు చెంపక యుండిన నేమి నమ్మికన్. 3

ఉ. వారలు నమ్మకున్న భగవంతుఁడుగాఁ డొకొ నమ్మఁదగ్గవాఁ
డారయఁ జెప్పరాదుగప యట్లుగఁ దానిక మైనయట్టివ్యా
హారములందు నీతియుతుఁ డంచును నీకయి నిశ్చయంబుగాఁ
దీరుపుగల్గవ్యాజ్యమును దెచ్చిన నీకును గెల్పుగల్గఁ గాన్.

క. అనివ్రాయఁబడినగతిఁ బ్రతి । మనుజుఁడసత్యుఁడగుఁ గాని మాన్యుఁడు దేవుం
డొనరంగ సత్యపథవ । ర్తనమున్ విడి సంచరింపఁదగఁ డెన్నండున్.

చ. మనయవినీతిచేఁ బ్రభుసముంచితనీతికి సంప్రసిద్ధిఁ జే 5
సినయెడ దీని కే మని వచింతుము తీక్ష్ణతఁ జూపు టేఁడు త
ప్పనె తనన్యాయమున్ నరునిపోలిక నే వచియింపుచుంటి న
ట్లనఁదగ దట్టు లైన నతఁ డండజ కెట్టులు దీర్పొనర్చెడున్. 6

ఉ. దేవుని కుచ్ఛ్రయం బరుగుదేరెడునట్లుగ నాదుకల్లచే 7
దేవునిసత్యస్ఫూర్తి 1 ప్రతిదీపిత మూ నెడఁ బాపినైన య
ట్లేవపుతీర్పు నేను గన నేటికి మే లొపసంగ మేము కీ 8
డే వెసఁ జేతుమంచు వచియింతుము మేమని కొంద ఱేపునన్.

క. మము దూషించి వచించిన । క్రమమున మేమేల పల్కఁగా రా దొకొ య
ట్టి మనుష్యుల కొదవెడుదం । డము న్యాయ్యమయేదియేమనంగలమటులేన్.

ఉ. వారలకంటె మేటులగువారమె కాదటు హెల్లెనీయులున్ 9
వారక యూదులున్ దురితవర్తన కెంతయు లోనుగాఁగ ను

1 ప్రకాశము

న్నారని దోషమున్ నిలిపినారము మున్నుగ సత్ప్రమాణ మే 10
పారఁగ వ్రాయఁగాఁబడినయట్టిదియేమనఁగా వచించెదన్. [నెమకు 11
సీ. ఒకఁడును నీతిసంయుతుఁడు లేఁడు గ్రహించువాఁడును లేఁడు దైవమును
వాఁడును లేఁడు త్రోవను దప్పిరొకటిగా నఖిలమానవులును వ్యర్థులైరి 12
ఒకఁడైనలేఁడు మేలొనరించువాఁడెంచవారిగొంతునుదెరువఁగ సమాధి 13
తమనాల్కచేతమోసముఁ జేయుదురువారియోష్ఠాంతమునఁగలదురగవిషము.
వైరమును శాపమును నుండె వారినోటఁ 14
దత్పదంబులు పరచురక్తంబుఁజిందఁ 15
గష్టనష్టులు వారిమార్గమునఁ గలవు 16
వారెఱుంగరు శాంతిత్రోవను నిజంబు. 17
ఎ. వారివీక్షణాగ్రంబున దేవునిభీతి లేదు . 18
సీ. ప్రతివక్త్రిమును మూయఁబడునట్లుజగమెల్ల దండార్హ మగునట్లుదైవమెదుట 19
ధర్మశాస్త్రాభిహితముల దానికిని లోఁబడినవారలతోడఁ బల్కుచుండె
నని యెఱుంగుదు మేలయనధర్మశాస్త్రకర్మలమూలమున నెట్టిమానవుఁ 20
డును । నాతనిదృష్టికి నీతిమంతుఁడని తీర్పఁబడఁడు ధర్మశాస్త్రంబువలనఁ
బాప మెట్టిదో తెలియంగఁ బడుచునుండె
నట్టులుండఁగ ధర్మాగమాన్యరీతి 21
నఖిలపతినీతి ప్రత్యక్షమగుచునుండె
శాస్త్రమును వక్తలును దానిసాక్ష్య మొసఁగు .
మ. అది యాక్రీస్తునియందు నమ్మకముచేనై నమ్మియున్నట్టివా 22
రిది యా దేవునినీతియై యొసఁగెడున్ లేదట్టిభేదంబుఁ బెం 23
పొదవం బాప మొనర్చి యెల్లరు దయాయుక్తి న్విభుండిచ్చుస
1 ద్విదితం బౌమహిమంబు నింతయును సాధింపంగలే దౌటచేన్.

1 తెలియఁబడిన

గీ. అతనికరుణచేత నలయేసునందలి 24
మోచనంపుద్వారమునను నమ్మ
వారహేతుకముగ నరనీతిసంయుతు
లనుచుఁ దీర్పు జెందనర్హులైరి.
ఉ. స్వామి పురాకృతాఘములు శాంతి నుపేక్షమొనర్చుటన్ స్వకీ 25
యామలనీతిఁ జూపవలె నంచును గ్రీస్తునసృక్ప్రపంబుచే 26
నామహనీయునిం గరుణకాస్పద మానటువెల్లడించెనా
స్వామి స్వనీతి నీయెడలఁ జక్కగ వెల్లడిసేయనెంచుచున్.
క. తానీతియుతుఁడుఁ గ్రీస్తుని పై । నమ్మికగల్గువానిఁ బటునీతియుతుం
గా నొగిఁ దీర్చెడువాఁడును। గానుండుట కాతఁడట్లుగా నొనరించెన్.
ఉ. అట్టులు గాననే యతిశయాస్పద మెక్కడనుండె· దానిఁ బోఁ 27
గొట్టిరి యెట్టినాయమునఁ గొట్టి రనంగను గర్మనాయముం.
బట్టియొ కాదు నమ్మికను బట్టియె కావున ధర్మశాస్త్రముం 28
బట్టినకర్మ లేకయె 1 యభంగురవిశ్వసనంబు చేతనే.
చ మనుజులు నీతిమంతులుగ మానక తీరుపునొందుచున్నవా
రనుచుఁ దలంపుచుంటి మరయం2 బెఱవారికిఁ గాడె దేవుఁడ 29
య్యును యూదవర్గమునకే ప్రభువౌనొకొ యాసమస్తమా
జనతకి కీశ్వరుండు మదిసందియ మంచఁగరా దొకింతయున్.
ఆ. వె. దేవుఁ డొక్కరుండె కావున సున్నతి 30
గల్గువారినమ్మకంపుమూల
మునను సునతిలేనిజనులనమ్మికద్వార
మున సనీతులుగను మొనసితీర్చు.
క. నమ్మికమార్గమ్మన వ్య। ర్థ మ్మొనరించెదమె ధర్మతతిశాస్త్రము మే
మమ్మెయి ననరాదలశా। స్త్రమ్మును స్థిరముగ నొనర్ప సాగితిమరయన్

1 నశించనివిశ్వాసముచేత 2 ఇతరులకు

నాల్గవయధ్యాయము.

సీ. కాన నేమిలభించె మేనికై మనమూలపురుషుఁ డౌనబ్రహామునకు నందు 1
మాయబ్రహాము క్రియామూలమున నీతిపరుఁడని తీర్పంగఁ బడినయెడల 2
నతిశయాస్పద మబ్బు నతనికి నైన నయ్యాదిగల్గ దీశునియగ్రమందు
నేమని వ్రాత వచింపుచుండె ననఁగ నీశుని నబ్రహా[1] మెదను నమ్మె 3
నదియు నెంచఁగఁ బడె నీతి యతని కనుచు
భృత్యునకు జీత మొసఁగుట ఋణముఁ దీర్చు 4
కొనుటయే కాక యది దాన మనుచు నెపుడు
నెవనిచే నైన నాత్మలో నెంచఁబడెనె.

చ. పను లొనరింపకుండు నొకభక్తివిహీనుని నీతిమంతుఁగా 5
ననయముఁ దీర్పు సేయు నరునందు ను నమ్మక ముంచునట్టి యా
జనునికి వానినమ్మకము చక్కనినీతిగ నెంచఁగా బడుం
గన నటు దేవుఁ డెవ్వనినిఁ గర్మలు లేకయె నీతిమంతుఁగాన్. 6

గీ. తలఁచునో యమ్మనుష్యుఁడు ధన్యుఁ డనుచు
నెసఁగ దావీదు సచియించె నెట్లు లనఁగ 7
నెవరియక్రమములు క్షమియింపఁబడెనో
యఘము లెవరివి కప్పివేయఁగఁ బడెనో.

గీ. ప్రభువు తలపోయఁడో యేరిపాపములను 8
వారు ధన్యాత్ము లీశుభవాక్కు సునతి 9
గలజనులఁగూర్చి చెప్పెనో కాక సునతి
బడయనిమనుష్యులను గూడ నుడివినదియొ.

గీ. అబ్రహాముప్రత్యయ మ్మతనికి నీతి
యనుచు నెంచఁబడియె నంటిమి గద

1 మనస్సునందు

మంచిదెట్టిస్థితిని నెంచఁగఁబడె నది 10
సునతిఁగొనినయపుడో కొననియపుడో.

సీ. సునతిగల్గినకాలమునఁ గాదు మఱియుసున్నతిలేకయున్నను నమ్మువారి 11
కందఱికిని దండ్రియగుట వారికి నీతినారోపణము సేయనతఁడు సునతి
నొందకమును దనకున్ననమ్మికకు నైన నయ్యముద్రగా సున్నతియనుగుఱుతు
నొందె మఱి సునతియున్నవారలకునుజనకుఁడౌటకు నాఁగ సునతిమాత్ర 12
మున్నవారుగాక యొగి మన జనకుఁడౌ
నబ్రహాము సునతినందకమును
నతని నమ్మకంపు నడుగుజాడలఁ బట్టి
యరుగువారితండ్రి యౌటకు నొగి.

మ. అతఁ డాగుఱ్ఱును బొందె లోకమున కా నాతండు దాయాదుఁడన్ 13
హితవాగ్దానము లబ్రహామునకుఁ గాని వానిదైనట్టి సం
తతికిం గాని సుధర్మశాసనముచేతం గల్గ లే దైన ని
శ్చితమై కల్గెను నమ్మకంబువలనం జేపడ్డ దానీతిచేఁ

శా. దాయాదత్వము నొందిరేని యరయన్ ధర్మాగమవ్యాపృతుల్ 14
పాయున్[1] విశ్వాసనంబు వ్యర్థ మగుచున్ వాగ్దానమున్ వ్యర్థ మౌ
గా యేమన్నను ధర్మశాస్త్ర మది యుగ్రత్వంబుఁ గల్గించు ధ 15
ర్మాయత్యాగమ ముండదేనిఁ గనునశ్యత్వం బతిక్రాంతియున్.

గీ. ఇక్కతంబున నవ్వాక్య మిడుటయెల్ల 16
సంతతికి నాఁగ ధర్మశాస్త్రంబు గల్గు
నట్టివారికె కా దబ్రహాముని కొగిఁ
గల్గియున్నట్టి విశ్వాస కలితులకును.

సీ. దృఢముగావలె నని కృపఁ బట్టియుండునట్లదివిశ్వాసనమూలమయ్యెదాను
నమ్మినదేవుముందట నాఁగమృతులను బ్రతికించువాఁడు నభావములను 17

1 విశ్వాసము

నున్నవానిఁగఁ బిల్చుచుండు దేవుని చెంత మన కెల్ల నాతండు జనకుఁడయ్యె
నిను నియమించితి జనకుఁగాఁ బెక్కురకని దానికిఁ బ్రమాణమైయెసంగ
వ్రాయఁబడె నీదుసంతతి వరలునిట్టు 18
లనుపలుకుఁ బట్టి తాఁ బెక్కుజనులతండ్రి
యగు నటుల వీక్షణంబున కాదరువొగి
లేనపు డతండు వీక్షణ మూని నమ్మె.

చ. మఱియు నహీనవిశ్వసనమానితుఁడై యతఁ డించుమించు న 19
త్సరములు నూఱు గల్గి మృత1సన్నిభమైనటు స్వీయదేహమున్
మరణముఁ గాంచుదానికి సమంబయినట్టుగ శారగర్భమున్
సరగున నెంచెఁగాని యపనమ్మికచేఁ బ్రభువాక్ప్రదానమున్. 20

ఉ. సందియమంద కీశ్వరుని సన్నుతిఁజేసి యతండు వాక్ప్రప 21
త్తిం దనరించినట్టి యది తేటగనిల్ప సమర్థుఁడంచు రూ
ఢిం దగనమ్మి నమ్ముటఁ గడిందిబలంబు వహించియుంటచే 22
తం దలఁపంబడె న్నయ విధంబుగ నయ్యది వాని కెంతయున్.

క. అతని కది యెంచఁబడెనని యతని నిమిత్తంబె కాక యస్మత్ప్రభు వా 28
నతనిని యేసుని మృతసంతతిలోనన్ లేపినతని నమ్మినమనకున్. 24

గీ. తలఁపఁబడు నని మన నిమిత్తంబుగూడ
వ్రాయఁగాఁబడె మన యపరాధకార 25
ణమున నీఁబడి మనము సునయయుతులము
గాఁగఁ దీర్పఁగఁబడలేపఁగాఁ బడియెను.

---

1 సమానము.

అయిదవ యధ్యాయము.

సీ. కాన విశ్వాసంబుకతన మనము నీతిదీప్తులమంచును దీర్పఁగఁబడి 1
యస్మత్ప్రభువు క్రీస్తుద్వారంబునను దేవుఁ గలిసి సమాహితి గలిగియుంద
మదిగాక యాతనిద్వారమునం బ్రత్యయంబుచే నీకృపయందు మనము 2
పొంది ప్రవేశమ్ము నందుండి దేవునిమహిమఁ గూర్చిన నిరీక్షణమును బట్టి
యతిశయము నొందుచున్నార మంతె కాదె 3
శ్రమము సహనమ్ము నది పరీక్షను బరీక్ష
యాక్షణముఁ గల్గఁజేయు నం చెఱిఁగి శ్రమము 4
లందు నతిశయపడుదము పొందుమీఱ.

చ. మనకు నొసంగఁగాబడిన మాన్యసదాత్మముతోఁ బ్రిం నీశు ప్రే 5
మను మన యంతరంగ మతిమాత్రము నిండెను గాన నీనిరీ
క్షణ మది సిబ్బితి న్మన కొసంగ గదే మన శక్తిహీనత 6
న్మన మికనుండ మంచితతి క్రమందెను యేసుఁడ భక్తజాతికై.

క. నీతిసమేతునికొఱకై యైన నొక్కమానవుఁడు సమయుట యరుదౌ 7
నే తఱి నెనిన్ సాధువుకై తెగునంబూనవచ్చు గద యొకఁడేనిన్.

ఉ. వెల్లడిసేయుచుండెఁ దనప్రేమ నొగిన్ మనపట్ల నాజగ 8
ద్వల్లభుఁ డెట్లనన్ మనము పాపులమై యిఁక నుండ యేసు తాఁ
జెల్లఁడె యస్మదర్థ మటుచేయుటఁ1 దద్రుధిరంబుచేత ని 9
ప్డెల్లెడఁ దీరుపున్న యసమేతులమంచును బొంది పెక్కుగాన్.

గీ. అతనిద్వారంబునను విశ్చయముగ నుగ్ర 10
భావమున నుండి రక్షింపఁబడుదు మేమి
యనఁగ శత్రులమై యుండ నతని సుతుని
పేరితాద్వారమున మన మీశుతోడ.

---

1 వానిరక్తముచే

క. మనము సమాధానముఁ బొం । దిన పక్షమునన్ సమాహితిం గాంచియు నా
యన జీవించుటచేతన్ । గనుగొంద ము రక్షణంబుఁ గడు నిక్కముగాన్

ఆ. వె. అంతెకాక యేలికా యేసుద్వారాన 11
మనము దేవునందుఁ గనుచునుంటి
మతిశయంబు వానిద్వారముననె సమా
హితి వహించినార మిపుడు మనము.

సీ. అట్లుండఁగా నొక్కఁడౌ నరుత్రోవను బాపంబు దానిత్రోవను మరణము 12
జగమున నెటు ప్రవేశము నొందె నరులెల్ల నఘమొనర్చుటచేత నట్టులె మృతి
యందఱకును బ్రాప్త మయ్యె నేమి యనఁగ ధర్మశాస్త్రము వచ్చు దనుక
[నఘము 13]
ధరణినుండెను గాని ధర్మశాస్త్రము లేనియపుడు మోపఁగఁబడ దఘమయినను
దెలియ నాదా మొనర్చనతిక్రమమును
బోలి పాప మొనర్పని పురుషులపయిఁ 14
గూడ నాదాముఁడును మొదలొక్కనియు మోషి
నాము పర్యంతమును మరణంబె యేలె.

క. రాఁగలదానికి నాదా । మే గుఱుతై యెసఁగియుండె నేర్పరపంగా 15
1. నాగస్సు గల్గినట్లు ద । యాగుణాకర మొదవ లేద యది యెట్లన్నన్.

క. ఒక్కనియపరాధమునం । బెక్కురు సమసినను దేవుపేశలకృపయున్
నిక్కముగఁ గ్రీస్తుయేసను । నొక్కనరు దయాప్రదత్తియును బెక్కురకున్

చ. కలిగినయట్లుగాఁగ నవి గాంచెను విస్తృతి వెండి పాపమున్ 16
సలిపిన వానిచేత నొగి శాసన ముద్భవ మందినట్లుగాఁ
గలుగఁగ లేదు దాన మెటు గాననఁ దీర్ఘ్వైకమైన నేరమిం
గలిగినదౌచు శాసనపుకారణమై తనరారె నెంచఁగన్.

---

1. అపరాధము.

చ. పరఁగఁ గృపావరం బనిన బహ్వపరాధపు కారణంబునన్
బరలిన దై జనాళి నయవంత నుటంచును జెందెఁ దీరుపున్
మరణము నొక్కమానవుని 1. మంతువుమూలమునన్ జనించి యొ 17
క్కరుఁడగు వానిద్వారమునఁ గాచినచో సుదయాధికత్వమున్.

గీ: నీతిదానంబు నొందువా రాతతగతి
జీవితము గల్గి మఱియు నిశ్చితముగాఁగ
నేసనెడు వాని త్రోవనె యేలుదు రటు 18
గాన దీర్ఘ్వైకయపరాధకారణమున.

సీ. కలిగిన దై మనుష్యుల కెల్ల శిక్షావిధానము గల్గ నెట్లొ నా హేతు
వట్లొకపుణ్యకార్యముచేత దయ యొగి మనుజుల కెల్ల జీవనదమైన
పటునీతి విధియింపఁబడఁ గారణం బయ్యె నేమన నొకనియం దెసఁగునట్టి 19
వినయంబు లేమివలన ననేకులు పాపశీలురుగా నెట్లు చేయఁబడిరొ
యట్టులొక్కనిదౌ విధేయతవలనను
నీతిమంతులు గాఁగ ననేకజనులు
రచితులైరింతెకా దపరాధమెపుఁ 20
డెంచు నటు ధర్మవిధి ప్రవేశించెనైన.

క. మృతినూతఁగఁజేకొని మ । ష్కృత మెటులేలెనటు నిత్యజీవము కలుగన్ 21
వితతనయము త్రోవ న్మన । పతియగు నా యేసుక్రీస్తువలనం గృపయున్

క. కాపాడుచుండుటకునై । పాప మెచట వర్ధనంబు వడసెనొ యచటన్
దీపిత మగునక్కటికము । నేపుంగొని యెంబ్రమాణహీనముగాఁగన్

---

1 అపరాధము

ఆఱవయధ్యాయము

సీ. ఏమంద మట్లైన గృపవిస్తరింపంగ వలయునటంచుఁ బాపంబునందు 1
నిలతుమో యారీతిఁ బలుకరాదఘముకై మృతులమౌ మనమింక మీఁద నెట్లు 2
లందు జీవించుదు మఱ్యేసులోనికి బాప్తిస్మమును బొంది పరఁగుమనము 3
వాని మరణములో బాప్తిస్మ మొందితి మని యెఱుంగరె కాన జనకునిదగు 4
మహిమవలనఁ గ్రీస్తు మరణగులం డెట్లు
మరల లేపఁబడెనో మనము నట్లు
క్రొత్తజీవనంబు గొన్నవారలమయి
నడచునట్లు మనల స్నానమునను.

చ. మరణమునందుఁ బాల్గొనసమాధిని బొందితిరి వానితోడనే
మఱియును జూడఁ దన్మృతిసమానతయందును వానితోడ ని 5
బ్బరముగఁ గూడియున్నయెడ 1 వానిసముత్థితి సామ్యమందునుం
గర మొనగూడి యుండెదము గాఁ దగ నాతనితోడ నేమనన్.

గీ. మనము దాసుల మఘమునకుఁ గాకుండుట 6
కఘశరీర మది నిరర్థక మగు
నట్లు మనదు తొలితి దౌస్వభావము సిల్వ
దానితోడ వేయఁబడు టెఱుఁగమె.

ఉ. మృతుఁ డఘముక్తుఁ డంచుఁ గొని మేలగుతీర్పును గ్రీస్తుతోడ నే 7
మృతి మన మొంది యున్నయెడఁ బ్రేతులలోపల లేచినట్టివాఁ 8
డతఁడు మృతుండుగాఁ డనియు నాతనిపై మృతికింకనున్ మహా 9
ధ్యతయును లే దటంచెఱిఁగి యాతనితో మనియుందుమం చొగిన్.

1. లేచుట.

ఉ. నమ్ముచునుంటి మేమిటి కనంగను దన్మృతి నారయంగఁ బా 10
పమ్మును గూర్చి యొక్కపరిఁ బంచత నొందెను గాని వాని జీ
వమ్మును జూడఁగా బ్రతుకువాఁ డగుచుండెను దేవుఁ గూర్చి యే
యమ్మెయి మీరుఁ బాపవిషయంబయి చచ్చినయట్టివారుగాన్. 11

గీ. ఈశువిషయంబునను క్రీస్తు యేసునందుఁ
దలఁచికొనుఁ డీరు మిము జీవితులుగఁ గాన 12
మేనిదుష్టాశకగపడ మృతివశమయి
యున్న మీ మేన నేలనీకుండుఁ 1. డఘము.

సీ. మఱియును దుర్నీతికరణముల్ గాఁగ మీయంగంబులఘమున కప్పగింప 13
కుండుఁడు మృతులలో నుండిజీవితులయుం చెంది మిమ్మును మీ రయీశ్వరునకు
నప్పగింపుఁడు యుష్మదంగంబు లనునీతిసాధనంబులుగ నీశ్వరునకిండుఁడు
దయకుమాత్రమె కాని ధర్మశాస్త్రమునకు మీరలోనగువారు గారు గాన 14
బ్రభుత నెఱపదు మీపైనిఁ బాప మట్లు 15
లైనచోఁ గృపకొండె ధర్మాగమమున
కలవడ మటంచుఁ జేయుదు మాయఘంబు
నెన్నటికి నదికూడ దంచెంచి కొనుఁడు.

సీ. లోనగుటకు మీరు దేనికి మిమ్మును భృత్యులుగా నుండనిల్పి కొండ్రో 16
యది మరణార్థమై యఘమునకే కాని యలనీతికై విధేయతకే కాని
దేనికి మీరలు లోనగుదురో దానికే మీరు దాసులం చెఱుఁగరే తొల్లి
యఘమునకును దాసులై యుంటి రీరలు గాని యేయుపదేశగతికి మీర 17
లీయఁబడితిరో దానికి హృదయపూర్వ
ముగను లోనయి పాపవిముక్తతఁ గని 18

1 పాపము

భృత్యులై తిరి నీతికి నిందలకును
దేవదేవుని మిగుల నుతింపవలయు.

చ. తనుబలహీనత న్మనుజతాగతి మీరు వచింపుచుంటి రే 19
మనఁగ నవక్రియాచరణకై యపవిత్రత కక్రమంబుకై
తనువును మీర లెవ్వరు సదాస్యమొనర్ప నొసంగినారొ య
ట్లనె పరిశుద్ధిగల్గఁగ నిడందగునీతికి మేనుదానుఁగాన్.

క. ఈయఘమునకున్ దాసులు। రై యున్నపు డీరు నీతికి కడు నిర్బం 20
ధాయత్తులు గాకుంటిరి। కా యప్పనివలన నేమిగలిగెను ఫలముల్. 21

ఉ. వానినిఁ గూర్చి సిగ్గుపడువా రగుచుంటిరి మీరు కాదొకో
వానిసమాప్తి చచ్చుటయె పాపమునుండి విముక్తిఁ జెంది యీ 22
శానుసదాసు లౌట 1. నతిశౌచముగల్గుట మీఫలం బగున్
దానిసమాప్తి యొసఁగు సతతం బగుజీవన మద్దియేలనన్.

క. దురితమున వచ్చుజీతము। మరణమె కాని సుకృపాసమంచితభగవ 23
ద్వరము మనపాలకుండగు। వరయేసునియందు నిత్యపటుజీవంబౌన్

ఏడవ యధ్యాయము.

శా. ఓసోదర్యులు జీవితుండయి జనుం డున్నంతకాలంబె సం 1
శాసించున్ పరధర్మశాస్త్రమని విజ్ఞాతంబు మీకాఁ గదా
బాసల్ చెప్పుచునుంటి ధర్మవిదులౌ వారైన మీతోడ స్త్రీ 2
వాసిన్ జీవితుఁడైనయప్డె పతికిన్ వశ్యాత్మశాస్త్రంబుచేన్.

క. పతి మృతిఁ జెందినయెడసతి। పతివిషయంబునను విడుపుఁబడయునుశాస్త్ర
స్థితినుండి కానఁ బతిజీ। వితుఁడై యుండంగ నామె వేఱుగుపురుషున్. 3

1 మిక్కిలి శుచి

ఉ. చెందినదేని జార యని చెప్పఁబడున్ 1. సతి భర్తపోయినం
జెందెను విడుపు శాస్త్రగతిచే నటుగావున వష్యూనవుం
జెందిన జారగాదు గద సెన్నుగ దేవునికై ఫలంబు నిం 4
పొంది ఫలించినట్లుగ మృతోత్థితు నేసనునన్యుఁ జేరఁగన్.

క. మీరును దదీయదేహము। ద్వారమ్మున శాస్త్రవిషయమై మరణంబుం
గూరితి రేలన మనము శ। రీరంబున్నసమయమున ప్రత్యర్థంబై. 5

ఉ. ఫలము ఫలింప శాస్త్రమునఁ బాల్పడుచుండెడు దుష్కృతంపుటి
చ్ఛలు మనమేనఁ గార్యపరసాధనయోగ్యము లయ్యె నిప్పుడో 6
తలఁప బలాత్కృతి న్మనము దార్కొనినారమొ దేనిచేత ని
చ్చలముగ దానికై మనము చచ్చియు ధర్మపుశాస్త్రమందొగిన్.

క. కని సారము విడు పటుగా। వున వర్ణానుస్మృతి మనము పూర్వస్థితి గ
ల్గినవారము గాకుండఁగ। ననువుగ నాత్మానుసార మగునూత్నగతిన్.

గీ. కలిగి సేవింపుచుంటిమి గాన నేమి 7
పల్కెదము ధర్మశాస్త్రము పాప మగునె
పల్కరా దటు శాస్త్రము వలనఁ గాక
కలుష మెట్టిదొ నాకును దెలియకుండు.

ఉ. ఆసను బూనరాదనుచు 2 నాగమమే వచియింపకున్నఁ బె
ల్లాస యనంగ నాకుఁ దెలియం బడ దాజ్ఞను గారణంబుగాఁ 8
జేసి యఘంబు నాకొదవఁ జేసెను సర్వవిధంబుచేతఁ బె
ల్లాసను శాస్త్ర ముప్పతిల నప్పుడు పాపము పేర్తమెంచఁగన్.

చ. బ్రతికితియొ యుంటి నొక్కయెడ వాచక శాస్త్రము లేక కాని దు
ష్కృతమున కాజ్ఞవచ్చుతతి జీవితమబ్బెను వెండి నేనొ చ

1 స్త్రీ 2 శాస్త్రము

ప్రవృత్తిఁ గనవచ్చె నాకదుపు జీవము కై తగునట్టియాజ్ఞయుఁ 10
మృతి కయినట్టు లేల యన హేతువుగాఁ గొని పాప మావలన్. 11

ఆ. వె. మోసపుచ్చి దానఁ జేసి చంపెను నన్నుఁ
గాన ధర్మశాస్త్రకలన విశద 12
మైనదాజ్ఞగూడ నవదాతమును నీతి
యుతము శ్రేష్ఠము నయియుండె నెంచ.

సీ. నాకు త్తమయుమరణము నొసంగెనె యట్టులనరాదఘము శ్రేష్ఠమైనదా 13
కతమున నాకును మృతిఁ గల్గఁజేయుచు నఘ మఘమంచు నగపడుటకు
నన నేమి యనఁ బాదమాజ్ఞమూలంబున ఘనతరపాపమై యెనయుటకును
నది నాకు మృతికరం బయ్యె నెఱుంగుదుమాత్మసంబంధిధర్మాగమమని 14
యయినఁ బాపమునకును నేనమ్మగఁ బడి
తనువుసంబంధినైతి నేలనఁగ నేను
జేయునది నేనెఱుంగను జేయఁగోరు 15
నది యొనర్పక ద్వేషించునది యొనర్తు.

ఉ. ఏనొనరింతు నేనియు నసీపిత మొప్పుచునుంటి నేను మే 16
లైనది శాస్త్ర మంచు నటు లౌటను నాంపయినున్న పాప మే 17
దాని నొనర్చుచున్నయది 1 తర్దముఁ జేయుచునున్నవాఁడ నే
గాను మదంగసస్థితముగా దగి మంచిదియుం జెఱుంగుదున్. 18

క. కలిగెను కోర్కి సాధు వగుకార్య మొనర్పఁగఁ గాని చేయఁగా
నలవడ దేనొనర్చుటకు నైతలపోసిన మేలు సేయ కీ 19
తలఁపక కీడు సేయుదు నెదం దలపోయని దే నొనర్తు నే 20
నలపనిఁ జేయుచున్నది మదాత్మగతాఘముకానునేనిఁకన్

1 మిక్కిలి

ఉ. కానను సచ్చికీర్ష మదిఁ గల్గిన నాకుఁ దటస్థ మయ్యెఁ గీ 21
డైనదియున్న నేమ మొకఁ డాత్మను గానఁగవచ్చుచుండె నా
మానసవర్తి పూరుషుఁ బ్రమాణముగాఁ గొని దేవు శాస్త్రమం 22
దేను బ్రమోదమున్ మది వహించుచునుంటిని గాని యెంచఁగన్.

శా. కానం గానగుచుండె నాకిపుడు మద్గాత్రింబులం దొక్క వే 23
రౌ నేమంబు వసించినట్టు లది నాయాత్మస్థశాస్త్రంబుతోఁ
దాన్నై పోరొనరించుచుండి తగ మద్గాత్రింబులందున్న దా
1 నేనశ్చేష్టకు నన్ను లోఁబరచు నెంతేని జెఱంబెట్టుచున్.

గీ. అకట యెంతయభాగ్యుఁడనైతినట్టి 24
మృతికి లోఁబడుచున్న నామేనినుండి
నను విడుపఁజేయు నెవ్వఁడు మనప్రభు నగు 25
నేనుమోమునఁ జేయందు నీశునుతులు.

క. కావున మదివిషయంబై దైవము నియమంబునకును తనువిషయం బే
2. నోవృత్తి విషయమునకును నేనర్తించెదను గాదె నెటి దాసుఁడనై

1. పాపప్రవృత్తి. 2. పాపచేష్ట.

— ఎనిమిదవ యధ్యాయము —

ఉ. కావున యేసునం దిపుడుగల్గినవారికిఁ గల్గ దొక్క శి 1
క్షావిధి యేసునం దసువొసంగెడునాత్మదియైన నేమ మే 2
నో విధి1 మిత్తి నుండియు ననున్ విడిపించె శరీరసంగతిం 3
బోవిడఁజేసి యాత్మదగుపొంతనె పోవుచునున్నవాండ్ర మా.

గీ. మనయెడల ధర్మశాస్త్రసంబంధి యైన 4
నీతి నెఱవేర్పవలెనని పాతకమ్ము
నడవ దేవుఁడు తనసుతునఘశరీర
రూపమునఁ బంపి శిక్షను పాపమునకు.

గీ. అతనిమేన విధించె నేలన శరీర
ధర్మమును బట్టి బలహీనతను వహించె
ధర్మశాస్త్రముగావున దానికి నది
సర్వరీతుల నెంచ నసాధ్య మయ్యె.

సీ. దేహానుసారులు దేహవిషయము నాత్మానుగుల్ గోరుదు రాత్మవిషయ 5
మరయ దేహానుగం బౌ మది మరణ మాత్మానుసారం బైనమానసంబు 6
తగుజీవనము సమాధానము నై యుండె నది యేలయన శరీరానుగ మగు 7
చిత్త మీశ్వరునకుఁ జెలఁగు విరోధియై యది లోనుగా దీశునాగమమున
కగుట దేహస్వభావులై యలరు వారు 8
సంతసిలఁ జేయఁ జాల రీశ్వరుని నీశు 9
నాత్మ మీలో వసించిన దైనయెడల
మీర లాత్మస్వభావులౌ వారె కాని.

గీ. కాయపుస్వభావయుక్తులు గా రెవండు
నైన యేసు సాత్మలేనివాఁ డయ్యె నేని

1 మృత్యువు

వాఁడు గాకుండు నాతనివాఁడు క్రీస్తు 10
మీకు లోపలనున్నచో మీదుతనువు.

మ. మృత మయ్యెన్ దురితంబుకై యయినను న్మీయాత్మ నీత్యర్థజీ
వితసందేహముఁ జెందె యేసునిఁ దగన్ బ్రేతాళిలో నుండి 1 యు 11
త్థితిఁ గావించినవానియాత్మ గలదేన్ దెల్లంబు మీలోపలన్
మృతులం దాతని లేపి యాతఁడు మృతిన్మేకొన్న మీమేనులన్.

క. జీవింపఁ జేయుమీయం। దావాస మొనర్చుతనదునాత్మ తెరవునం
గావున దేహానుసృతిం। బోవ మనముగాము ఋణులము తనవున కొగిన్. 12

ఉ. మీరు చరింతు రేనియును మేయనుసారమునన్ మృతాత్ములౌ 13
వారయి యుండురి గాని తనువర్తనముల్ విమలాత్మచేత నే
దోఁగఁగఁజేసినన్ బ్రదుకుదు ర్తగ నెందఱు దేవునాత్మ యే 14
పారఁగఁ జేయు దేవసుతులై భువి నుందురు వార లందఱున్.

క. ఎందుల కన మరలన్ భయ। మందుటకు న్మీరు దాసతాత్మను దలఁపం 15
బొందఁగ లేదు స్వీకృత। నందనరూపమును బొందినారలు ధ్వనిన మాన్.

మ. మనమాయాత్మయె కల్గువాండ్రగుచు న్నాతండ్రి మా నాయనా
యని యాక్రోశ మొనర్చుచుంటి మలసర్వాధీశుసంతాన మే 16
మన మంచాత్మయె యిచ్చుచుండె మనయాత్మం గూడి సాక్ష్యంబుఁ దా
మనమే బాలుర మేనిఁ బొందుదుము సమ్మాన్యైశదాయాదతన్. 17

సీ. క్రీస్తుతోఁగూడ విస్తృతమహత్త్వముఁ జెంద వానితోడను శ్రమపడితిమేని
అగుదుము వారసు లల క్రీస్తుతో మనయెడలఁ బ్రత్యక్షమైయెసఁగఁబోవు 18
మహిమముందర నీసమయపుశ్రమంబులు గణియింపఁ దగినవిగా వటంచుఁ
దలఁపుచుంటిని దేవుతనయులు ప్రత్యక్షమగుటకు సర్గంబు మిగుల నాశ 19

1 లేచుట

పుట్టి తద్దృష్టితోఁ గనిపట్టుచుండె
నేటి కని యందు రేనియు సృష్టి యెల్ల 20
క్షయమున కధీన మైనదాస్యంబులోన
నుండి విడిపింపఁగాఁ బడి యొప్పుమిాఱ.

గీ. దేవుబాలకులొందంగఁ బోవుమహిమ 21
గలస్వతంత్రత నొందంగఁ గల ననియెడు
నన్నుగలదయి స్వేచ్ఛగాఁ గాక దానిఁ
బాసఁగ లోఁబరచినవాని మూలమునను.

ఉ. మాకు లోఁగి సర్గము సమస్తము నీవఱ 1 కేకకంఠతం 22
బాయక మూల్గుచుం బ్రసవబాధను బొందుచు నుంటెఱింగి నా
మాయదిగాక యుండ మనమాత్మసదాత్మఫలంబు నొంది యి 23
క్కాయవిముక్తికై యెదురు గాంచుచు మూల్గుచునుంటి మాత్మలోన్.

క. అనఁగా స్వీకృతపుత్రత కని మూల్గుచు నుంటిమేల యన మనము నిరీ 24
క్షణముగలవార మై రక్షణపాత్రత నొందినాముగాదే మిగులన్

ఉ. కాంచఁగఁ గోరుచున్నయది కానఁగ వచ్చిన యత్తఱిన్ నిరీ
క్షించుటయుండ దేఁడుపరికించుచునున్నది వెండి తా నిరీ 25
క్షించునదృష్టవస్తువునకే మనముం గనిపెట్టి యుందు మీ
క్షించుట కోపిక న్నిలిపి చెన్నుగ నట్టులె యాత్మయుం దగన్. 26

చ. కని మనదుర్బలత్వమును గ్రక్కున సాయమొనర్చుచుండె నే
లన మన మెట్లు యుక్తముగఁ బ్రార్థనసేయఁగ నోనో యెంచఁగా
మున కెఱుఁగంగ రాదయిన మానక వాకొనరానిమూల్గుతో
నొనరుచునుండె విన్నపము నొద్దికతో మనపట్ల నాత్మ తాన్.

1 ఒక కేమాటను

చ. ఎదలు పరీక్షసేయునతఁ డేదియొ యాత్మమనం బెఱుంగు నే 27
లది యన దేవుచిత్తగతి నాతఁడు శుద్ధులకై యొనర్చుచుం
డెదయనువిన్నపం బఖిలనేతను బ్రేమను జూచువారి కా 28
సదయుతలంపుచొప్పున వెసం బిలువంబడినట్టివారికిన్.

చ. జరుగుచునుండె మేల్గలుగ సర్వము దా సమకూడియుండి యం
చెఱుఁగుదు మేటికన్నఁ దనయిష్టతనూజుఁ డనేకు లైనసో 29
దరులకు 1 జ్యేష్ఠుఁ డౌనటుల దైవ మెఱింగెనొ మున్నుగాఁగ నె
వ్వరిఁ దగ వారు స్వాత్మజునివంటిస్వరూపము గల్గువారుగాన్.

ఉ. వారల నిర్ణయించె మును వారక యెవ్వరి నిర్ణయించెనో 30
వారలఁ జక్కఁగాఁ బిలచె వారక యెవ్వరిఁ దాను బిల్చెనో
వారల నీతిమంతులుగ వారక తీరిచె నేరిఁ దీర్చెనో
వారల నందఱ న్మహిమవంతులఁగా నొనరించెఁ జక్కఁగాన్.

సీ. ఇది యిట్టులుండఁగా నేమందుమిాశుఁడు మనపక్షమున నుండ మనకు వైరి 31
యెవఁ డుండుఁ దనతనూభవుఁ బ్రోవ సిద్ధమై మనకెల్లరకును నాతనినిఁ బ్రీతి 32
నప్పగించిన యతం డతనితో నఖిలంబు నేల మన కనుగ్రహింపకుండు
నీశనిర్దిష్టుపై నెవడు నేరము మోపుఁ దీర్పుదేవుడె నీతియుతులుగను 33
నెవడు విధియించు శిక్షను బ్రీతుఁడైన 34
యట్టివాఁ డలక్రీస్తువె యంతె కాక
యతఁడె లేచినవాఁడును మృతులలోన
నతఁడె దేవునికుడిప్రక్క నలరుచుండి.

క. మనకొఱకై విజ్ఞాపన మును గూడ నొనర్చుచుండెఁ బాసఁగఁగ నాక్రీ 35
స్తునిప్రేమనుండి యెడఁబా టొనరింపం గల్గు నెవ్వఁ డుర్వి న్మనలన్.

1 మొదటివాడు

సీ. హింసయేనియు శ్రమంబేనిఁ గ్లేశంబేని 1.హోవడియే న్వస్త్రహైన్యమేనిఁ
గలవేనియును మఱిఖడ్గంబు నేనియు మనల నెడముగఁ జేయునె తలంప
బనలెల్ల మేము చంపఁబడుచుంటిమి నీనిమిత్తము వధ కైనమేషములుగ 36
నెంచఁబడితి మంచు నిందు వ్రసఁబ్రమాణమైయొకరంగ వ్రాయంగబడియె 37

ఆ.వె. నట్టులైన మనల నరసి ప్రేమించిన। వానిద్వారమునను బరగఁ మనము
మిగుల నధిక మైనమేటిజయంబును। బొందుచున్నవారము నిజముగను.

ఉ. జీవిత మైనఁ బంచతను జెందుటయేనిఁ బ్రధాను లేనియున్ 38
దైవత దూత లైనను స్థితంబులు నేనధికారులేనిరా
బోవునవైన నెత్తయినఁ బొల్పుగ లోతయినన్ వినిర్మితం
బై విల సిల్లుచున్నపెఱ యేదియయినను నిశ్చయమ్ముగాన్.

క. మనప్రభువు క్రీస్తుద్వారం। బునఁ జూపినదేవుప్రేమమున నుండి వేసన్ 39
మనల నెడఁబాపఁగాలే। వని నమ్ముచునున్నవార మైతిమి మదిలోన్.

1. ఆపద

తొమ్మిదవయధ్యాయము.

చ. కలిగెను నాకు శోక మధికంబుగ నాహృదయంబులోపలన్ 1
వెలిసె విరామమున్ గనని వేదన క్రీస్తువునందు సత్యమే 2
పలుకుచునుంటి లే దనృతవాక్యము నిర్మలినాత్మయందు నన్ 3
గలిసి యొసంగుచుండెను మనస్స్ఫుటసాక్షియె సాక్ష్యమీయెడన్.

గీ సాధ్యమేని దేహసంబంధు లౌనట్టి
సోదరులకుఁ గాఁగ నొనరఁ గ్రీస్తు
నుండి నేను వేఱునొందుచు శాపసం
గ్రస్తుఁడ నయి యుండఁ గలదు కోర్కె.

సీ. వీరిశ్రాయేలీయుల్ స్వీకృతపుత్త్రత పటుమహిమంబు నిబంధనములు 4
ధర్మశాస్త్రంపుప్రదానము నర్చనాచారాదులు వచనోత్సర్జనములు
వీరివిపితరులు వీరివారలు మేనిఁ బట్టి వీరలలోనఁ బుట్టెఁ గ్రీస్తు 5
నఖిలేశుఁడౌ దేవుఁ డై యుండి యీతండు మిగుల నుత్యర్హుఁ డామేన నైన

దేవుమాట దప్పిపోవునట్టుగఁ గాదు 6
సారిది నిస్రాయేలు 1 చుట్ట లెల్ల
నెంచి చూడ నిస్రాయేలీయులును గారు
మఱియు వినుఁడు నాదుమాటయొకటి.

గీ. అబ్రహామునిసంతాన మైనమాత్ర 7
గడఁగి యెల్లరుఁ బిల్లలు గారు గాని
యరయ నీసాకువలన నైనది త్వదీయ
మానపత్య మనఁబడు నెట్లన వచింతు.

1 బంధువులు

గీ. దేహసంబంధిబాలురు దేవునకును 8
గాదు పిల్లలు గానివాగ్దానమునకు
బంధులైనట్టిపిల్ల 1 లపత్య మనుచుఁ
దలఁపఁగాఁ బడుచుందురు తథ్యముగను.

గీ. ఈసమయమున మీఁదిటి కేగుదెంతు 9
నపుడు శారాకు నుదయించునాత్మజుఁ డని
వచనదానస్వరూపమౌవాక్య మిదియె 10
యింతియే కాదు వచియింతు మఱియు.

క. మనతండ్రి యైనయీసా। కను నొక్కనివలన గర్భ మలరె బ్రాపిం
దినయప్పు డేరుపాటున। కనుసారముగాఁగ దేవునాశయము రహిన్.

సీ. కర్మలమూలానఁ గాక పిలుచువానికారణమున నిలుకడఁగ నుండ 11
నింకఁ బిల్లలు జనియించి లగ్గెనియు నెగ్గెనియును రచియింపక మును
జ్యేష్ఠుండుదాసుఁడౌఁజిన్నివానికినంచునమరఁ జెప్పఁగఁబడె నామెతోడ 12
నేను యాకోబుఁ బ్రేమించితి నేశావుఁ గినిసితి నని దీనికినిఁ బ్రమాణ 13
మానటుల వ్రాయఁబడి యుండె నట్టులౌట 14
నేమి వచియింత మన్యాయ మీశ్వరునికిఁ
గలదు యట్లనఁ గూడ దందులకు మోషె 15
తోడ నీ తీఁ బల్కుచున్నాఁడు పరఁగ.

క. ఏనిం గరుణించెదనో। వానిం గరుణింతు నెవనిపట్లన్ జాలిం
బూనుదునో వానిపట్లం। బూనుదు జాలి నని కానఁ బొందఁగ నిచ్ఛన్ 16

ఉ. పూనెడువానిచేనయిన భూరిపరిశ్రమ మొందువానిచే
నైనను గాదు గాని కరుణాలయ మౌభగవంతుచేతనే

1 సంతానము.

యౌను మఱిన్ ఫరోయనెడు నాతని కీగతిఁ బల్కె లేఖనం 17
బేను మదీయ మౌబలము నెల్లను నీవిషయంబునూపఁగన్.

క. నానామము భూతలమున। నానావిషయంబులన్ ఘనంబుగఁ బ్రకటం
బౌనటులఁ దన్నిమిత్తము। నే నిన్ను వినిశ్చయముగ నియమించితిఁగా.

ఉ. కాన నతండు లేనిఁ గనికారమొనర్పఁగ నిచ్ఛగించునో 18
వానిదయం గనుం గఠినభావముతోఁ గననిచ్ఛగించు నె
వ్వానిని వానినిం బరుషభావమునం గను నట్టులైనచో 19
వానివిశుద్ధచిత్తమును వార కెవం డెదిరింప నోపెడున్.

ఉ. నేరము నింక నాతఁ డొగి నిల్పఁగ నేమిటికంచు నీవు న
న్నారసి పల్కె దౌనటులె యైనను నోమనుజుండ దేవునిం 20
గూరిచి యట్లు నీవెదిరి కొంచు వచింప నెవండ వేల యీ
తీరున నన్నొనర్చితనఁ దెల్పునె వానికి రూపితంబుఁ దాన్.

క. ఒకమంటిముద్దనుండియె। యొకకలశంబును ఘనంబు నొండల్పము సే 21
తనకును 1 గులాలునకున్ మృ। త్తికపై లేకుండెనె యధికృతి దలంపన్.

సీ. అట్లు దేవుఁడు తనదగు నుగ్రత నుప్రభావముఁజూపఁగోరినవా డగుచును 22
బరఁగ నష్టికి సిద్ధపడి యుగ్రతాపత్ర మైనఘటంబుల నతఁడు మిగుల
ఘనశాంతితో సహించిన నేమిమహిమను బొందుటకాతండు ముందుసిద్ధ 23
పరచి యుంచినదయాపాత్రఘటంబులపట్ల నాఁగను యూదబలమునుండి 24
యొండె కా కాతఁ డన్యులనుండి తాను
బిలచి యున్నట్టి మనయెడ స్వీయమహిమ
ఘనతరం బైనయైశ్వర్యకలనఁ జూప
వలయు ననియున్న నేమియవ్వరుసగాఁగ.

1 కుమ్మరివానికి

గీ. నాప్రజలుగానివారికి నాప్రజలని 25
ప్రేయసియుఁ గానిదానికిఁ బ్రియసియని
నామమొసఁగెద జరుగున దేమనంగ 26
మీరు దలఁపంగ నాప్రజల్ గా రటంచు.

క. ఎప్పట్టున వారలతోఁ। జెప్పంగాఁ బడియె నచట జీవసహితు లౌ
నప్పరమేశునిసుతు లని। యొప్పుగ వారలకు నామ మొసఁగఁబడియెడున్.

సీ. అనుచు హోషేయలో నతఁడు సెప్పుచుండె మఱియును దనదగుమాటఁ బ్రభువు 27
పూర్తిఁ జేసియు గ్లుప్తమునుజేసి దాని 1 నుర్వీతలంబున నెఱవేర్చుఁగాన
సారిదినిశ్రాయేలు సుతులసంఖ్య సముద్రసికతనానున్నను శేషమె తగ
నేలంగఁ బడునని యెషయాయుఁగట్టిగా నిస్రయేలకు వచియించుచుండె 28
మఱియు నెషయావచించినమాడ్కి సైన్య 29
నాథుఁడు ప్రభుండు మనకు సంతానము మిగు
లొనరచకయున్న సొదుమువలెనె యగుదుము
తుదగొమొర్రను బోలి యుండుదుము తలఁప.

ఉ. ఏమివచింతు మట్లయిన హెచ్చగునీతినిఁ గూడకున్న వే
రౌమనుజాళినమ్మకమునం దుదయించిననీతిఁ జెంది రాఁ
గా మఱియిస్రయేలునయకారణ మానియమంబు నంటియుం 31
దా నొగి నందరన్నియమనంబున దేమిటి కంద లేవనన్.

క. వారెల్లను విశ్వాసము। కారణమునఁ గాక క్రియలకారణమున సే 32
పారుచు నైనటు దానిం। దీరొప్పఁగ వెంటనంటి తిరిగిరి కడఁకన్.

1 భూమియందు

ఆ.వె పాఱితుచుంటి నడ్డుబండ సీయోనులో 33
నతనివిశ్వసించునతఁడు సిగ్గు
పడునటంచు వ్రాయఁబడినచొప్పునఁ దొట్రు
పడిరి వార లడ్డుబండదగిలి.

పదియవ యధ్యాయము

సీ. సహజన్ములార యిశ్రాయేలీయులు రక్షణముఁ బొందవలెనని నామనమున 1
గుతుకంబు వారలఁ గూర్చి నేదేవుని నొనరించుప్రార్థన యుండె మిగుల
వారు దేవాసక్తిపరులని వారికై సాక్షిత్వమును నేనొసంగుచుంటి 2
నైనను వారికి నాసక్తి జ్ఞానానుసృతము గాకుండె నదెట్లనంగ 3

దేవునీతివార లెఱుఁగక తమనీతి
నిల్పఁ బూని దేవునీతికి వశ
పడరు విశ్వసించుప్రతినరునకు ప్రీతి 4
జరుగఁ గ్రీస్తుధర్మశాస్త్రమునకు.

చ. తనరుచునుండెఁ బూర్తియయి ధర్మపుశాస్త్రముమూలమైన నీ 5
తిని నెరవేర్పుమానవుఁడు దీననె తామనునంచు మోషె వ్రా
సె నయిన నీతినమ్మకముచే నిటుచెప్పుచునుండె నెక్కుపో 6
వును బరలోకమేఁడనఁగఁ బొల్పుగ గ్రీస్తునిఁ దేరఁ గ్రిందికిన్. 7

ఉ. లేక యెవండగాధమున 1 లీనతఁ గాంచును నాఁగఁ గ్రీస్తునిం
బైకి మృతాళినుండి యెడఁబాయఁగఁ దెచ్చుట కంచు నెంచఁగాఁ
బోకుము నీవు నీమదినిఁ బోలనదేమని చెప్పుచుండె నా 8
వాకు భవత్సమీపమున వాతనె యుండెను నీమనంబులోన్.

మ. అది మేమేప్రకటించువిశ్వసనవాక్యయుండెన దేమనన్ 9
మొదట న్నీదగునోట యేసుప్రభు వన్యుం జక్కఁగాఁ బూని యె

1. మునుగుట

ప్పిదముం జేతులనుండి యాతనిని లేపెన్ దేవుఁ డంచున్ భవ
ద్హృదయంబందును విశ్వసింపు మెడ నిస్నేహారఁ బాలించెదున్

ఉ. ఏలయనంగ నీతి యుదయించుట కాత్మ నరుండు నమ్మెదుం 10
బాలన గల్గునట్లు తనవాతనె యొప్పుకదేమనంగ మే 11
లౌ లిఖితంబు నమ్మకము నాతనిపై నిడునెల్లవాఁడు హ్రీ
శీలుఁడుగాఁ డటంచును వచించుచునున్నది యెంచి మాడఁగన్.

గీ. యూదుఁడును హెల్లెనీయుఁడన్ భేద మొదవ 12
దెంచ దొక్కఁడె ప్రభువయి యెల్లరకును
దన్ను వినుతించువారిపై దయను జూప
నెసఁగు నైశ్వర్యవంతుఁడై యేలయనగ.

సీ. ప్రభువునామముఁ బట్టి ప్రార్థనజేయుఁవాఁ డెవ్వఁడో వాఁడు రక్షింపఁ
[బడును 13
తాము నమ్మనివాని నేమాడ్కి వినుతింతురు విననియాతని నెట్లు విశ్వసింతురు 14
వారెట్లు ప్రకటించువాఁడు లేకయె విందుప్రకటించువారంపఁబడినయెడల 15
నెట్లుగాఁ బ్రకటింతు రివ్విషయంబున నుత్తమములగూర్చి యురుసువార్త

ప్రకటనముఁ జేయువారి పాదము లతి
1 హృద్యము లటంచుఁ దగ లిఖియించియుండె
నైనను సువార్తలోఁబడ దందఱకును 16
"ప్రభుసమావర్తమాన మెవ్వండు నమ్మె"

1 మనోహరము

చ. అనికద చెప్పుచుండె యెషయా యటు లౌటను నమ్మకంబె ద 17
న్వినుటను గల్గు నవ్వినుట వేఁడుకఁ గ్రీస్తునిఁగూర్చుమాటలం
బొనరు నటైన నానుడువు పోడిమి యేమన వారు వీనులఁ 18
న్వినరొకో విన్నవారె కద పృథ్విని నెల్లను వారినాదమున్.

గీ. వారిమాటలు 1 భూదిశల్ పరఁగఁ గ్రమ్మె
మఱియు నేవచియింపఁ జెడు మాట యేమి 19
యనిన నిది యిస్రాయేలకు నందఱకును
దెలియఁ బడకయె యుండెనే తెల్లముగను.

చ. నరులును గానివారిచలనా గ్రుద్ధ మీకు జనింపఁజేయుదుం
బరఁగ వివేకసూన్యజనవర్గముచేఁ గలిగింతు మీకునుం
గొఱకొఱ యంచు మోషె పలుకు నొద్దట స్మృతి యింతె కాక యి 20
ష్వరుస వచింపుచుండెఁ దెగువంగొని యయ్యెషయా యాయ దెల్లనన్.

క. నను వెదకకున్నవారల। కును నేదొరకితిని నన్నుఁగోరి విచారిం 21
పనివారికిఁ గాన్పించితి। ననియె స్మృతి యిస్రాయేలకై యిటుపలుకున్.

క. నాకు న్వాశప్రవిర్తులు। గాకుండఁగ నెదురుపల్కుఁ గడగుజనులకుం
బ్రాకటముగ దినమంతయు। నాకరయుగ్మంబుజాపి నానని పలుకున్.

---

1 భూమ్యాకాశములు

పదునొకండవ యధ్యాయము.

సీ. అటులయ్యోనేని నేనడుగునదేమన దైవంబువిడచి నేఁ దనప్రజలను 1
నుడువరా దట్లు నేనునునిస్రయేలీయుఁడనుమఱియబ్రహాముని యపత్య
మందును నేను బెన్యామీనుగోత్రసముద్భూతుఁడను దానుముందెఱిఁగిన
తనప్రజలవిడలేదు దైవమే లీయానుగడఁగి వచించుభాగంబులోన 2

నెద్దివ్రాత వచించెనో యీ రెఱుఁగరె
వారు నీవక్తలను జంపినారు ప్రభువ 3
వారు నీబలిపీఠముల్ బడఁగెడపిరి
నేనొకండనె మిగిలియుంటిని తలంప.

క. నాయుసురులనెల్లను వడిఁ। దీయుచునుండి రని యతఁడు దేవునికడ ని
స్రాయేలకెదురుతాకుఁగ। జేయుచునున్నాఁడుమనవిచెలఁగుచుమిగులన్

చ. అయినను 1 దైవతోక్తి యది యాతని కేమనిచెప్పుచుండె నా 4
బయటికి నాత్మజానువులఁ బంచనిస ప్తసహస్రమానవో
చ్చయమును శేషమై తనర సల్పితి నీసమయంబునందునున్ 5
దయకగురీతిచే మిగిలి తద్దయు నున్నవిశేషమెంచఁగన్.

క. అది దయచే నానెడ నిఁకఁ। నదియెంచఁగఁ గ్రియలమూలమైనదిగాద 6
ట్లది గాకయున్న నింక। దయదయయుఁగాకుండు నేమియగునట్లైనన్.

---

1 దైవవచనము

1 చ. అరయఁగ నిశ్రయేల్వెదకునయ్యది యేదియొ యద్దివారికిం 7
దొరకఁగ లేద యేర్పడినతోరపు మానవజాతి కెంచఁగన్
దొరకెఁ దదన్యులై మనుష్యులు 1 కర్కశచిత్తు లౌచునుం
డిరి లిఖియించి యుండె నిటునిబ్బర మొప్పఁగ దీనికై యొగిన్. 8

క. ఒసరంగ నేఁటిదనుకన్। మనసున వారలకు నిదురమతీశుఁడు క
న్గొనఁగా జాలనికన్నులు। వినఁజాలక యున్నయట్టివీనుల నొసఁగెన్.

వ. అని యుండె మఱియు. 9

ఉ. వారలభోజనంబురిగ వారికి బోనుగ రోధకంబుగా
వారిక్రియాఫలంబుగను వావిరి నుండుతఁ జూడ కుండఁగా 10
వారలకన్నులం దము వాఱుచునుండెడుఁ గాత నెంతయున్
వారలవీఁపు నిచ్చలును వంగియె పోయెడునట్లొనర్చుమా.

మ. అని దావీదు వచించుచుండెను గదా యట్లౌట నేఁ బృచ్ఛసే 11
యునదేమన్నను గూలిపోవునటుగా నూ పొందిరే యట్లుగా
ననరాదీసును వారికింగలుగఁ జేయన్ వారిదౌ త్రొట్రుపా
టున నబ్బెంబఱమానవావళికి మెండుం బూనుసంరక్షయే.

ఉ. వారలత్రొట్రుపాటు భువివారలకెంతయు మేటిసంపదన్ 12
వారలక్షీణ్య మెంచఁ బెఱవారికి సంపదఁ గల్గఁజేసినన్
వారలపూర్ణభావమని వారితసంపద యెంతయిచ్చెడుం
దీరుగ నన్యులైనమిము నేను వచింపుచునుంటి నెంతయున్. 13

1 కఠినమనస్సుగలవారు

చం. ఇతరులకై యపొస్తలుఁడ నేనయి యుంటిని గాన నిప్పుడే 14
వితమున సైన నాతనువు విందులకేసుజనింపఁ జేయుచుం
గొతుకక వారిలోన నొకకొందఱి నేనియుఁ బ్రోవగావలెన్
జతనముచేనటంచుఁ బరిచర్యసునంబొనరించుచుండితిన్.

సీ. వారి విసర్జింపఁ బ్రజలసమాధానపరపంగ నయ్యె నావారిఁజేర్చి 15
కొనుటకు నేమియగును మృతుల్ జీవితులైన ట్లైకదభుక్తియందు మొదటి 16
కబళము శుచియైనఁ గడమయన్నంబెల్ల శుచియగు మూలంబుశుద్ధమైన
గొమ్మలు మంచివగును గొన్నికొమ్మలుడులిచినయడవిలోపలియొలీవ 17

కొమ్మలా నీవు వానిమధ్యమ్మునంటు
గట్టినయొలీవచెట్టున ఘనతగల్గు
మూలమున వానిలోఁ గూడి పాలుగొనిన
నట్టికొమ్మలపైఁ బొంద కతిశయమ్ము.

గీ. నీ వతిశయింతువేనియు నిన్ను వేరు 18
దాల్చుచున్నది వేరిఁ దాల్పలేదు
అందులకు నీవు చెప్పెదు వంటుగట్టి 19
నఖిలశాఖలు ద్రుంచివేయఁబడె ననుచు.

గీ. మంచిదే యగు వారు నమ్మకముఁ బట్టి 20
విరువఁబడినారు నీవైన 1 విశ్వాసముఁ
బట్టి నిలచితి గర్వంబుపడక భయము
పొందుచుండుము దేవదేవుండు దలఁప. 21

1.విశ్వాసము

చ. కొలలస్వభావసిద్ధములఁ గొమ్మలసంత్యజియించు నేని నిన్
బరఁగఁ ద్యజింపకుండు భగవంతునను గ్రహముం జ్యుతాత్ములం 22
దురు కఠినత్వ మట్టిదయ నొందుచు నిల్చితివేని నీపయిన్
గురుకొనియుండు దేవునియనుగ్రహముం బరికించుమీ వొగిన్

చ. నిలువక పోవుపక్షమున నీవును1 గృత్తుఁడవౌదు వారునున్ 23
వెలయ నవిశ్వసత్వమున నిల్వకపోయిన నంటు నందు బ
ద్ధులగుదు రీశుఁడంటునను దోడనె వారలఁ గట్టి శక్తుఁడౌ.

గీ. ఏమన స్వభావసిద్ధమైయొసఁగు నడవి 24
నొప్పెడియొ వీవచెట్టునుండి నీవు
త్రుంపఁగఁబడి స్వభావవిరుద్ధముగను
మంచిదైనయొ వీవయన్మహీజమందు.

ఉ. వారక యంటఁగట్టఁబడుపక్షమునన్ సహజంపుకొమ్మలౌ
వారు దలంప మిక్కిలి ధ్రువంబుగ స్వీయము యౌనొ వీవయన్
భూరుహమందు నంటిడఁగఁ బోలరె సోదరులార మీమదిన్ 25
మీరలె బుద్ధిమంతులము మేమని యెంచక యుండునట్లుగన్.

క. ఈమర్మము మీ రెఱుఁగఁగఁ । గామించెద నేటికి ననఁగా నన్యజనుల్
తా మెల్లఁ జొచ్చుదనుకను । 2. సామిశాయేలకుఁబరుషతమదిగలిగెన్.

సీ. సీయోనునుండివచ్చివిమోచకుండుయాకోబులోనుండిభక్తుండుగామి 26
వారించి కొనును నేవారియఘంబుల వారించునపుడు నావలన వారి 27

1 నఱుకఁబడినవాఁడవు. 2 సగము.

కెసఁగునిబంధన మిదియే యటంచు వారలప్రవేశమునప్డు వ్రాయుచుండు
సరణిని ప్రాయిలు జనులెల్ల రక్షింపఁబడుదురు సద్వార్తపట్లనైన 28
వారు మిమ్ముఁ బట్టి వైరులుగాని యే
ర్పాటు విషయమైనఁ బరఁగఁ బితలఁ
బట్టి యిష్టులౌచు నెట్టన నుండిరి
యెందులకు ననఁగ నీశ్వరుండు. 28

మ. తనవైనట్టికృపావరంబులకు నై తదీరితనే పిల్పుకై 29
యనుతాపంబు వహించి మీరలు గతంబౌకాలమం దీశునం 30
దునధీనాత్ములు గాక వారలయధీనుల్ గామిచే నిప్పుడే
యనుకంపింపక పాత్రులైతి రటు మీయందౌ దయంబట్టియే. 31

ఉ. వారలు నిప్పుడద్దయకుఁ బాత్రులు గాన విధేయులౌచు ను
న్నారు సమస్తులందుఁ గరుణం దగఁ జూపుట కంచు దేవుఁ డౌ 32
ప్పాఁరగ మూసెనెల్లరను బంధురమౌనవిధేయతాస్థితిన్.

శా. ఔరా దేవునిజ్ఞానబుద్ధులకు నౌ నాధిక్య మెంతేని గం 33
భీరం బాతనితీర్పు లెంతయు నసంవేద్యంబులున్ వానిదా
దారుల్ జాల 1 నగమ్యముల్ ప్రభునిచిత్తం బెన్నువాఁ డెవ్వఁడె
వ్వారున్ డాతనితోడ మంతనముఁ దెల్పం జాలువా రెన్నఁగన్.

క. ఆతనికి మున్నుగా నిడి । యాతతమౌ ప్రతిఫలంబు నందెడు నెవ్వం 35
డాతనిదగుమూలంబున । నాతనిద్వారమున మఱియు నారసిచూడన్.

క. ఆయన నిమిత్తముగ నే । యీయఖిలం బుద్భవించి యేపు వహించున్
వేయుగములపర్యంతము । నాయనదౌమహిమ వృద్ధినందుత నామేన్

1. తెలియ శక్యము కానివి.

పంద్రెండవ యధ్యాయము.

సీ. కాన సోదరులార కరమువిశుద్ధంబు దేవానుమతము సజీవయాగ 1
మగునట్లు మీ మేను లతనికి నర్పించుకొనుఁడని లోకపావనుని ప్రేమఁ
బట్టి మిమ్ముఁ గను నే బ్రతిమాలుచున్నాఁడ నెంతయుఁ దగుమీకునిట్టిసేవ
మీర లీలోకంపుమేరనుబొందక యుత్తమంబనుకూల మొనరఁ బూర్ణ 2
మైనదేవునిచిత్త మెయ్యదో పరీక్ష
యొనరిచి యెఱుంగునట్లు మీమనసుమాఱి
క్రొత్తయది గాఁగ నున్నదగుటవలనను
వేఱురూపంబు నొందుఁడీ మీరు నిపుడు.

గీ. తన్నుఁ దానెంచుకొనఁ దగుదానికంటె 3
నెక్కుడుగ నెంచుకొనకుండ నొక్కొకనికి
నీశ్వరుండవి 1 భాగించి యిచ్చినట్టి
నమ్మకంబున కగుప్రమాణంబురీతి.

శా. 2 ధీనైశ్చల్యముఁ దాను బొందఁదగురీతిం దన్నుఁ దానెంచుకో
నౌనం చీశుఁడు నాకొసంగినదయావ్యాపారముం బట్టి మీ
లోనం గల్గినయెల్లవారలకు మేలుంజెప్పుచున్నాఁడ నొం 4
డౌనస్మత్తనువందు బొల్పెసఁగుఁ బెక్కంగంబులున్నం దగన్.

క. ఈయఖిలాంగంబుల కొం। డే యగుపనియుండకుండు నెట్లటు పెక్కం 5
డై యెసఁగుమనమునొక్కటి। యా యేసుతనువుగ నుండియన్యోన్యంబున్

క. వేఱుగ నంగములయి యు। న్నారము మనకొసఁగఁబడినకృపగతిని వే 6
ర్వేరు కృపావరములు గల। వార మగుచు నుంటి మందువలనన్ సరగన్.

సీ. ప్రవచనవరమైనఁ బ్రవచియింతము మంచినమ్మకంపుపరిమాణంబురీతిఁ 7
బరిచర్యయయినను బరిచర్యలోపల బోధించువాఁడైన బోధలోన 8

1. పంచి 2. బుద్ధినిశ్చలము.

హెచ్చరించెడువాఁడు హెచ్చరించుటలోన నుండుము పనిగల్గియుచితరీతిఁ
బంచిపెట్టెడువాఁడు పరిశుద్ధమనసుతో జాగ్రత్తతోఁ బైవిచారకుండు
దయగలుగువాఁడు పనిని సంతసముతోడ
నెఱపవలయును మీప్రేమనిష్కపటము 9
గావలయుఁ జెడుగును నేవగమున నెంచి
హత్తుకొనియుండుఁడీ మంచిదైనదాని.

ఉ. ఒండొరులందు రాగము సహోదరహార్దముఁ గూర్చి చక్కఁగా 10
నుండి ఘనత్వమం దొకరినొక్కరు గొప్పగ నెంచుఁ డిచ్ఛకై 11
యుండఁగ నీక మాంద్య మెద నొప్పరికింపక యాశఁగొల్పుఁడీ
మెండుగ సంతసించుచు సమీక్షణ మొంది శ్రమంబు నోర్చుచున్.

ఉ. వేఁడుటయందుఁ బట్టుదల వీడక శుద్ధులకాలమందుఁ బా 12
ల్గొనుచు శ్రద్ధగారవముఁ గూర్చుఁడు దీనయిందు మిమ్ము సం 13
పీడయొనర్చువారికి శపింపకుఁడీ ముదమందువారితోఁ 14
గూడి ముదంబునందుఁ దుఃఖించెడు వారలతోడఁ గుందుఁడీ. 15

చ. ఒకఁడు నొకం 1 డెదల్ గలసి యుండుఁడు హెచ్చగుదానియందు నుం 16
చక మదిఁ దగ్గుదానిపయి సక్తతఁ బూనుఁడు మిమ్ము మీరె యెం
చకుఁ డురుబుద్ధిశాలులుగ నల్పకుఁ డీ మఱుకీడు కీడుకై
సకలమనుష్యదృష్టికిని 2 సాధువు లౌపను లెంచుచుండుఁడీ.

చ. అలవడెనేని సాధ్యమగునంతకు నెల్లరతో హితంబుగా 17
మెలఁగుఁడి యిష్టులార పగ మీరలె మీకును దీర్చుకోకుఁడీ
స్థలమిడకుండు క్రూరతకు స్వక్రియయాఁ బగఁదీర్పుమాఱుస 18
త్ఫలమును నేనెయిత్తునని పల్కెను ఱేఁడని వ్రాయఁగాఁ బడెన్ 19

వ: అట్లగుటంజేసి

1 మనస్సులు 2 మంచిపను

ఉ. ఆఁకలిగొన్న నీరిపున కన్నముఁ బెట్టుము దప్పిచేతఁ బ 20
ర్యాకులుఁడైన నీరొసఁగు మట్లొనరించుటచేత నిప్పుకల్
జోకగ వానినెత్తిపయిఁ జొన్పుదు కీడున నిర్జితుండవుం 21
గాక జయించు కీడు నెసకంబున మేలొనరించుచుంటచేన్.

పదుమూడవ యధ్యాయము

క. పయియధికారులకును లో । నయి యెల్లరునుండవలయు నదియేమన నా 1
రయ దైవలబ్ధమే కా । క యితరమధికార మెందుఁగల్గ దెదియునున్.

సీ. కలిగినసర్వాధికారముల్ దేవుచే నియమింపఁబడెఁ గాన నేతృత నొగి
నెదిరించునట్టివాఁ డీశుని నియమంబు నెదిరించువాఁ డగు నెంచిచూడ 2
నెదిరించువారు తా మెతమవిూఁదికి శిక్షఁ దార్చుకొందురు ప్రభుత్వంబు సేయు 3
మానవుల్ కడుచెడువైన కార్యములకే కాని సాధువులైన కార్యములకు.
భీకరులు గాక యుందురు నీకు మేలు 4
గల్గ నధికారు లీశకింకరులు ననెడు
వారలకు భీతిపడకుండఁ గోరితేని
మేలొనర్పుము వారిచే మెప్పుగొనెదు.

క. చెడు గొనరించితి వా భయ । పడు మూరక వారు కత్తిఁబట్టరు కీడున్
నడపెడు వారలపై వా । రుడుగక యాగ్రహముఁ జూపనొగి మాఱుపనుల్

చ. ఒనరుచు దేవుభక్తులయి యుండిరి గావున నాగ్రహంపుటీ 5
మున నొకదానఁ గాక మఱి సొంపగుమానససాక్షిఁ బట్టియుం
బొనరఁగ వశ్యుఁడై 1 యునికి ముఖ్యమదెందులకన్న వారు దే 6
వునికిని భక్తులై సతముఁ బూనుచు నుందురు భక్తి కార్యమే.

1 ఉండుట

ఉ. కావున నేకదా 1 యరియుఁ గట్టుచునుంటిరి మీరు గాననే 7
యీవలెఁ బన్ను నెవ్వనికి నీవలె నే నికి సుంకమున్ వడిన్
బావిరిఁ బన్ను సుంకమును వానికి వానికొసంగుఁడుం డఁగా
నా నెఱపేనియం దతనియందును భీతియు నేనిపట్టునన్.

ఉ. గౌరవ ముంచఁగా నగు నొ గౌరవ మాతనియందుఁ గల్గి యుం
దీరుచుఁ డప్పు నెల్లరకు స్నిగ్ధత పట్లనె తక్క నొండొరుల్ 8
వేఱొకఁ డచ్చియుండకుఁడు వేనికి నేనియుఁ జెంత వానిపైఁ
గూరిమిగల్గువాఁడె యొనఁగూర్చినవాఁ డగు ధర్మశాస్త్రమున్.

వ. అది యేల యంటేని.

సీ. వలవదు జారత వలవదు నరహత్య వలవదు చౌర్యంబు వలవ దాశ
యనునవి మఱియెట్టి యాజ్ఞ యుండినవదినీవలెఁ బొరుగువానిఁ బ్రియమొప్ప
గాంచ నా ననెడు వాక్యమున సంగ్రహముగా నిమిడియున్నవి ప్రేమ
[మిరుగు వాని 10
కొనరింప దొకకీడు గనుకఁ బ్రేమము గల్గియుండుట ధర్మశాస్త్రోక్తరీతి
జరుపుటయె మీరు మఱియు నిద్దురను మేలు 11
కొంచుతఱి యయ్యె నచుచును గాల మెఱిగి
యట్లొనర్పుఁడి మనము ప్రత్యయముగల్గి
యున్నయప్పటికంటెను నొనర నిపుడు.

మ. మనకున్ రక్ష మఱింత దగ్గఱెఁ 2 ద్రియామాకాలముం జాల య 12
య్యె నహస్సుం దరియయ్యె గాన మనమెంతే నంధకారంబులోఁ
బనుల న్వీడుచుఁ దైజసంబు లగుచున్ భాసిల్లు యుద్ధార్థవ
స్తునికాయంబును దాల్చి కొందము సముద్యోగంబుతోడన్ మఱిన్.

1. పన్ను. 2. రాత్రి.

ఉ. అల్లరి యాటపాటలును నాతతమత్తతికామకృత్యముల్ 13
పెల్లగుజారచేష్టలును వైరము మచ్చరముండకుండఁ గం
దెల్లముగాఁ బవల్ నడచుతీరున మేరనుమీరకుండఁగా
నెల్లపు డొక్కరీతిఁ జరియించుచునుందము సాధువృత్తితోన్.
క. ఏలిక యేసుక్రీస్తునిఁ। దాలుచువా రగుచునుండి తనుకామములం 14
బాలింపఁ దనువువిషయము। సాలోచనఁ జేసికొనకుఁ డాతతరీతిన్.

పదునాలుగవ యధ్యాయము.

గీ. ప్రత్యయంబు విషయమున బలవిహీనుఁ 1
డైన వానినిఁ జేర్చుకొం డైన సంశ
యంపువాదముఁ జేయుకుఁ డవని నొక్కఁ
డన్నియు భుజింపఁ గా వచ్చు ననుచు నమ్మ.
చ. బలమతిశాకమాత్రమును భక్షణ సేయును వే ఱొకండు కూ 2
రలు దిను వాని సర్వము కరంబు భుజించెడివాఁడు దూఱఁగా
వలదు భుజించువాఁడు పెటెవానికిఁ దీర్పిడ రాద దేమనం 3
జెలఁగుచు దైవ మాతనినిఁ జేరుచు చుండెను 1 సర్వభంగులన్.
క. పరుభృత్యునినీవుతీర్పన్। నెటిఁ దీర్ప నెవం డతఁడు నిలుచుటయైనన్ 4
దొరఁగుట యైనను రక్షాకరుని వశం బైన యట్టి కార్యమ్మ గదా.
సీ. ఆతండు నిలుచు నేఁ డాతని నిలుపంగఁ గరము సామర్థ్యంబు గల్గువాఁడు
ఒకనాఁటికంటె వేఱొకనాఁడు మేలనియొక్కరుండెంచుచునుండుమఱియు
సకలదినంబులు సమము లందొకఁ డెంచు నఖిలజనులు దమయంతఁ దామె
తమమదిలోన రూఢముఁ జేసికొనగువాసరంబులు లక్ష్యపరచువాఁడు 6

1 అన్నివిధములచేతను.

పరభువును దలంచి లక్ష్యంబు పరచుచుండు
మెక్కువాఁ డీశ్వరునికిని మేలి నుతులు
సలుపుఁ గావునఁ బ్రభువును దలఁచి తినును
దిననివాఁ డీశ్వరుఁ దలంచి తినుటమాని.
సీ. దైవంబునకును గృతజ్ఞతాస్తుతులిడుచుండును మహిలో నెవండునుమహిఁ 7
దనకయి బ్రతుకఁడుతనకయిచావఁడుమనుచుంటిమీశుకై మనముమఱియుఁ
జచ్చుచు నుంటిమి సామికై కావున బ్రతికినఁ జచ్చినఁ బ్రభువు వార
మై మనముంటిమి యతఁడు దా మృతులకు బ్రతికినవారికిఁ బ్రభువగుచును 9
నుండుటకుఁ గాదె తా మృతి నొంది క్రీస్తు
మరల జీవించె నైన సోదరున కీవు 10
తీర్పు దీర్పఁగ నేల త్వదీయభ్రాత
నేల నిరసింపఁ గా మన మెల్ల దేవు
న్యాయపీఠాగ్రమున నిల్తు మది నిజంబు.
క. ప్రతిజానువు నాతో డన్। నతమగునాయెదుట నెల్ల నాలుక దేవున్ 11
నుతియించు నని వచించుం। బతి యని వ్రాయఁబడెఁ గాన మనలోపల నే
కం. ప్రతిజనుఁడు దన్నుఁ గూరిచి। పతికిన్ గణనం బొసంగ వలె నిఁకఁ బైన
న్నతిమన మొండొరులకు నై। జతనంబునఁ దీర్పుదీర్పఁ జనకుండ మొగిన్ 13
చ. అదియును గాక సోదరుని కడ్డములేక నిరోధనం బొకో
యొదవఁగఁ జేయ కుంద మని యుండఁడు మీరు వినిశ్చయంబుతో
నెదియును గాదు నింద్యమని యే నధినాయకుఁ డైనయేసునం 14
దుఁ 1 దిరుఁడ నై యెఱింగి కొని నూనముగాఁగను విశ్వసించితిన్
ఉ. ఐన నిషిద్ధ మఁచు నెదియైన నెవండు దలంచుచుండునో
వానికి నద్ది నిందిత మె భ్రాతకుఁ దావక భోజనంబు మా 15

1 స్థిరచిత్తుఁడ నై

లానను దుఃఖ మబ్బునెడల న్మదిలో నిఁక నీవు ప్రేమముం
బూనుచు నుండి మెల్లనడతఁ బొల్పగువాఁడవుగావు రూఢిగాన్.

సీ. ఎవనికై మృతుఁడయ్యె యేసాతనినిఁబాడుపొందింపకుమునీదుభుక్తిచేత 16
మీకును గల్గిన మేలగు నది నిందపాలు గానీకుఁడు భగవదమల 17
రాజ్యము తిండియుఁ ద్రావుటయును గాదు నీతి సమాధాని నిర్మలాత్మ
యందు నానందంబునైయుండెనివ్విషయమునఁ గ్రీస్తునిదాసుఁడైనవాఁడు 18
దేవునిష్టుఁడు మానవదృష్టులకును
యోగ్యుఁడగుచును వర్తించుచుండెఁ గానఁ 19
బటుసమాధానమును బరస్పరము కుశల
వర్ధకములనె శ్రద్ధతోఁ బడయుద మొగి.

క. దేవునిపని భుక్తికినై పోవంజేయకుఁడు వస్తువులు సకలములుం 20
బావనములె సందేహము తో వానిం దినెడువాఁడు దోషముఁ జెందున్

ఉ. 1ఆమిషభుక్తి ద్రాక్షరస మానుటయేనియు నీదుభ్రాతక 21
డ్డేమియుఁ గల్గఁజేయు మఱి యేదియు మానుట మేలుకార్య మా 22
నీమది నమ్మకం బఖిలనేతకు నుగ్రమునందుఁ జక్కఁగా
నీమెయి నీవె యుంచుకొను నిబ్బర మొప్పఁగ మానసంబునన్.

గీ. తాను సమ్మతిఁజేసినదానిలోనఁ
దనకుఁ దాఁ దీర్చుకొనువాఁడు ధన్యుఁ డగును
సంశయాత్ముఁడు తినినపక్షమ్మునందుఁ 23
బ్రత్యయము లేకయుండఁగఁ బరఁగఁ దినును.

క. కావున వాఁ డెంచఁగ దోషా విశిష్టుండనుచుఁ దీర్పునందుంగలవాఁ
డౌ విశ్వాసనిదానంబై వెలయకయున్న యదియె యఘమగుఁదలఁపన్.

1 మాంసభోజనము

పదియేనవ యధ్యాయము.

క. కానన్ బలసంయుక్తులమైన మనకు మనమె తుష్టినంపక బలవి 1
క్షీణుల దౌర్బల్యములంబూనుటకై బద్ధులమయి పాల్చెదము దగన్.

సీ. మనలోన నెల్లవాఁడును బొరుగువానికి క్షేమాభివృద్ధి గల్గించునట్లు 2
లతని మేలగుదానియందు సంతసపెట్టఁదగునుగ్రీస్తువుగూడఁదన్నుఁదానె 3
మోదింపఁ జేయఁగాలేదటు లైనను నిందించువారల నిందలెల్లఁ
బడెను నాపైనని వ్రాయఁగఁబడియున్నయట్టులఁ జేకూరె నాతనికిని
నే మనిన నోర్పుచే వ్రాఁతచే మఱియును 4
నాదరముచేత మనకుఁ జూపలఁడుటకు
మున్ను లిఖియింపఁగాఁ బడియున్నవెల్ల
మనకు వ్రాయంగఁబడియె బోధనముగల్గ.

సీ. ఏకకంఠమును మీరేకభావముగల్గి మనప్రభువగుయేసుజనకుఁడైన 5
పరమేశు గౌరవపరప యేసుక్రీస్తు మదిరీతినొండొరుమానసమ్ము
లతికి యుండఁగ శాంతికారణమునకును హేతువైయున్నట్టి యీశ్వరుండు 6
మీకనుగ్రహమిడుఁగాక కావునఁగ్రీస్తు మిముఁజేర్చుకొన్నట్టిక్రమముగాఁగ 7
దేవదేవుని మహిమ వర్ధిల్ల మీరు
చేర్చుకొనుఁ డొండొరుల నేఁ జెప్పెదు నది 8
యేయది యనఁగఁ బితలకుఁ జేయఁబడిన 9
వాక్ప్రదానంబుపట్ల నీశ్వరుఁడు దలఁప.

చ. సరఁగఁగ సత్యవంతుఁ డని1 స్థాపనఁజేయుట కన్యులెల్లఁ ద
ద్వరకృపఁ గూర్చి దేవునియుదారత సన్నుతిఁ జేయుచుంటకున్
వరమతి క్రీస్తు సున్నతిని వారక పొందినయట్టివారికిం

1 నెలకొలుపుట

బరిచరణం బొనర్ప నవమాన మొకింతయు లేక ప్రీతితోన్

గీ. ఇట్టి హేతువుచేత నే యితర జనుల
లోన సన్నుతి యొనరింతు నేను నిన్నుఁ
దావకాఖిల నామకీర్తన మొనర్తు
ననుచు నవ్విషయమున వ్రాయఁగఁబడియె. [యనియు 10

సీ. మఱియు నోయన్యులా మనుజులారా వానిప్రజలతో సంతోషపడుఁడి
సకలార్యజనులార సన్నుతించుండి ఔని సకలప్రజలువానిసన్నుతింత్రు
గాక యనియును[1] వక్కాణింపఁబడియుండె యెషయా నుడువుచుండె,
[నిట్లు మఱియు 12
యెస్సయిలోనుండి యితరపల్లవమునా నన్యసంరక్షార్థ మవతరించు
నట్టివాఁడు వచ్చు నాతనియం దన్య
జనులు వీక్షణంబు నినుచు చుండ్రు
గాన మీరు శుద్ధిగల యాత్మశక్తిని 13
బొంది మిగులఁ జూపుపొలుచు వారు.

క. అగుటను వీక్షణకారకుఁ। డగు దేవుఁడు ప్రత్యయంబు ద్వారంబున స
ర్వగతానందముతో శాం। తి గుణముతో మిమ్ము మిగుల నించెడుఁ గాతన్.

శా. ఓనాసోదరులార మీరు మిగులన్ యోగ్యాత్మకుల్ సర్వ వి 14
జ్ఞానాపూర్ణులు బుద్ధి నొండొరులకున్ సాగింపఁగా నేర్పరుల్
గా నున్నా రని నేను మీవిషయమై గాఢంబుగా నమ్మి యు
న్నా నైనం బరమానవాళి యనుదానంబచ్ఛ మా నాత్మచేన్. 15

చ. విమలముగాఁగఁ జేయఁబడి ప్రీతికరంబగునట్లు భూర్యుదం
తము విషయంబు యాజకునిధర్మము నడ్పుచు నాకు దైవద

1. చెప్పబడియుండె.

త్తముఁ గృపఁబట్టి యన్యజనతావిషయంబయి సంతతోపచా
రము నల యేసుక్రీస్తునకు రంజిలఁ జేయుచు నుంటి నెంతయున్ 16

గీ. దీనిఁ గారణముగఁ బూని మీకును జ్ఞప్తి
యొనరచవలె నంచు నుడి మిగుల
ధైర్యమొంది మీకుఁ దగ సంగ్రహమ్మున
వ్రాయుచున్నవాఁడ నాయ మొప్ప.

క. కావున యేసుంబట్టియె। దేవుని సంగతులలోన ధృఢముగ నవ తే 17
పావేశము నాకుం గల। దేవిధమున ననఁగ వశ్యు లితరు లగునటుల్. 18

సీ. పలుకుచే గుఱుతులబలముచేఁ గ్రియచేతఁ బరఁగమహాకార్యబలముచేతఁ 19
బరిశుద్ధ మగునాత్మబలముచేఁ గ్రీస్తునాద్వారంబున నొనర్చువానిఁ గూర్చి
కాని చేయింపని కర్జములందును దేనిఁ గూర్చియుఁ బల్క దెగునసేయ
నగుటయె రూషలేమాదిగఁ జుట్టునెసంగుచు నున్న దేశములయందుఁ
దనర నిల్లూరికునకుఁ బ్రాంతమ్ముదనుకఁ
బూర్తిమీరఁగఁ గ్రీస్తుసువార్తఁ బ్రకట
మొనరుచుచు నుంటి నేనో వేఱొక్కనరుని 20
నొగిఁ బునాదికిఁ బైఁగట్టకుండుటకును.

ఉ. ఆతనిఁ గూర్చి వార్త తెలియం బడ దెవ్వరి కట్టివారలే 21
చూతు రటంచునుం జెవికి సోఁకినవారు గ్రహింతు రంచునున్
వ్రాతల నున్నయట్లతనినామ మెఱుంగనిచోట్ల వార్త[1] వి
ఖ్యాతము సేయ నాసఁగొని యాగతి నేఁ బ్రకటం బొనర్చితిన్

ఉ. ఆకతమాట నేను భవదంతికసీమను బొంద కుండఁగా 22
నాకును బెక్కుసారులు గనంబడె నడ్డము లిప్పు డైనచో 23

1. ప్రసిద్ధము.

నీకడలందు నేను జరియింపఁగనా స్థల మొండులేమిచే
నైకము లై నవత్సరము లాదిగ మీకడ కేగుదేఱఁగాన్

గీ. బహుతరాపేక్ష గల్గి నేస్పానియాకు 24
నరుగునప్పుడు త్రోవలో నరసి మిమ్ముఁ
దొలుత మీ మైత్రిచేఁ గొంతగలిగి తృప్తి
న న్నటకుఁ బుత్తు రీ రని యెన్నుచుంటి.

సీ. పరిశుద్ధులకు నిప్డు పరిచర్యఁ జేయుచు యేరూషలేమున కేగుచుంటి 25
నెందులకు ననఁగ యేరూషలేములోఁ గలశుద్ధు లందు బీదలకొఱకయి 26
మకదొనియావారు నకయవారును గొంత1వనువుఁ జందా సేయవాంఛపడిరి
కొనిష్టపడివారు దాని నొనర్చిరి వారికి వీ రప్పువడి రెటు లన 27
నన్యజనులు వీరియాత్మసంబంధ మౌ
పనులలోనఁ బాలివార లగుచు
నున్నకతన వీరి కురుదేహివిషయము
లందుఁ దోడ్పొనర్ప నమరియుండు.

క. ఒప్పించి వారికేఫల మిప్పని ముగియించి పైన మేఁ జేయుదు మీ 28
యప్పట్టణంబు తెన్నున దప్పక యిదె స్పానియా కుదంచితరీతిన్

ఉ. వారక నేను మీకడకు వచ్చెడునప్పుడు క్రీస్తు దీవనం 29
బూరణ మొందిపత్తు నని మున్న యెఱుంగుదు భ్రాతలార నే 30
నారయ యూదవాహ్యులయందు నవశ్యులచేతినుండి యే 31
పారఁగఁ దప్పిపోయి సముపాచరణంబు యెరూషలేములోన్. 32

క. విరచింపవలసి శుద్ధుల కురుమోదకరంబుగాఁ గ నుండఁగ నే నీ 31
శ్వరుమదివలనన్ మీకడ కరుదేటి ముదంబుతోడ నైక్యము మీతోన్

1. ధనము,

చ. కలిగియు విశ్రమంబు దగఁ గల్గెడు నట్లుగ మీరు నాకుఁ గా 32
నెలమిని దేవుఁగూర్చి రచియించెడు ప్రార్థనయందు నన్నొగిం
గలిసి గురం బొనర్పవలెఁ గ్రన్నన నంచును నస్మదీశుఁడై
యలరెడు క్రీస్తుఁ బట్టియును నాత్మను గల్గినప్రేమఁ బట్టియున్.

క. లాలితగతి మిమ్మున్ బ్రీతి మాలికొనుచు నుండిరిన్ సమాధానకరుం
డేలికమీ కెల్లరకును నోలిగ దోడ్పా టొనర్చుచుండుత నామేన్.

పదియాఱవ యధ్యాయము.

సీ. కెంక్రియలోన నొగిన్వసించిన సంఘంబునకుఁ బరిచారిక యగు
ఫీబే యనెడు మేలిపేరుగల్గిన మనసోదరినిం బరిశుద్ధులకును
ననుకూలముగ ప్రభునియందుఁ జేరిచికొని యామెకు మీచేత నలవడనగు
నెద్దియేనియు నున్న యెడలఁ దోడ్పాటుఁ జేయంగవలయుననియామెఁ
[గూర్చి 1

గీ. మీకుఁ జెప్పుచునుంటి న నేకులకును
నామె నాకును దోడుపా టై తనర్చె 2
క్రీస్తునందును నాతోడఁ గ్రియలు సల్ప 3
ప్రిస్కకకులకు నానమస్కృతి నుడువుఁడి.

మ. తమప్రాణంబుల నాదుప్రాణముల కై తా మియ్యఁగా వారు సి 4
ద్ధముగానుండిరి సాహసించి మఱియుం దద్గేహమం దున్న సం
ఘముతోఁ జెప్పుడి వందనంబులను నొక్కండేనికా దన్య సం
ఘమువారెల్లఁ 1కృతజ్ఞభావమమరంగా నుం డ్రొగిన్ వీరికిన్.

1. చేసినమేలును మఱవకుండుట.

క. పౌనఁగనాసియలోఁ క్రీ।స్తునకుం దొలిఫలము నాదుసుహృదుఁడెపైనే 5
టునకధికశ్రమమీకై।కొనియొసఁగుచున్నమఱియకునువందనముల్ 6

గీ. బంధుగులు నాకు నాతోడి బందివారు 7
నైన యంద్రోనికునకును యూనియునకు
1వందనము వీరపోస్తలు లందుఖ్యాతి
నొంది నాకంటె మును క్రీస్తునందుఁ గలరు.

సీ. ఊనిపై మత్ప్రియుండైన యంప్లీయాటునకు వందనములు క్రీస్తుకడ [మనకుఁ 8
దోడుగాఁ బనిసేయువాఁ డగునూర్బానునకు మత్ప్రియుఁడు స్టాకు [నకును క్రీస్తు 9
నందు యోగ్యుఁడ పెల్లెకటులరిస్టోబులు భవనవాసులకు నాబంధు [లైన। 10
హేరోదియానునకెలమినార్కిస్సుగృహంబువారికి నీసునందునున్న 11

వారి కొడయసికై శ్రమంపడు త్రుపైన 12
కును త్రుఫోసాకు నిష్ఠయయిన పెరిసికి
వినతులామె శ్రమంపడె నినునియందు
నినునకేర్పడ్డరోఫున కెలమినతులు. 13

సీ. అతనితల్లికి జోతలామె నాకును దల్లియలయు సంక్రీతునకాప్లెగోను 14
హెర్మేయు బత్రోబ హెర్మాయనెడు వారికొగి వారితోనున్న సోద [రులకు
నలపిలొలొగు యూలియాలకు నేరియకతనిస్వసకు లొలుంపాఖ్యు [నకును. 15

1 నమస్కారము

వారితోనున్నట్టిపరిశుద్ధులకు నెల్లవినతులు మఱియుఁ బవిత్రమైన 16
ముద్దుఁగైకొని వందనములు పరస్ప
రమ్ముఁజేయుఁడి క్రీస్తు సంఘమ్ములెల్ల
వందనమ్ములు మీకును బల్కుచుండె
నోసహోదరులార వేఱొండు వినుఁడి. 17

క. మీకఱచినబోధకు వ్యతి। రేకపుభేదముల నడ్డుక్రియఁజేయునరా
నీకమ్ముంగనిపట్టుట। కైకోరెదమిమ్ము వారికవలఁ దొలఁగుఁడీ.

చ. మనప్రభువైన క్రీస్తునకు మంచిగ దాసులు గాకతాదృశుల్ 18
గొనకొని దాసులైరి క్షి తమకుకె యిచ్చకమైన చేష్టలన్
మనసున కింపుపెంపెసఁగు మాటల1 నిష్కపటస్వరూపులౌ
మనుజుల మానసంబులను మాటికిమోసముఁ జేయుచుండ్రొగిన్.

చ. తెలిసియెయుండె మీఁదగు విధేయత యెల్లర కట్లుగాన మి 19
మ్ములను గుఱించి సంతసముఁ బొందుచునుంటిని మీరు జ్ఞానముల్
గలిగినవారు మేలు నెడలం గపటంబును వీడి కీడునన్
మెలఁగెడువారు గావలయు నిత్యమటంచును నేను గోరెదన్.

గీ. వరసమాధానకర్త యీశ్వరుఁడు వేగఁ 20
గెరలిసాతాను మీకాళ్ళ క్రింద వైచి
యణఁగఁద్రొక్కించు మనప్రభువైనయేసు
కరుణసతతంబు దోడగుఁ గాకమీకు.

సీ. నాతోడఁబను లనునడపువిమోతె నాబంధువుకాసోసిపత్రుమఱియు 21
యాసోనులూకియు ననువారలును మీకుఁ జెప్పుచుండిరినమస్కృతులు [మిగుల

1 కపటము లేనివారు

నీపత్రికను రచియించిన తెర్తియు నను నేను నేలికయందు మీకు 22
నతులొనర్చుచు నుంటి నాకు యావత్సంగమునకును నాతిథ్యమును
రచించు 23
గాయి మీకునుడివె నమస్కారములను
నిప్పురంపుధనాగార మేలు చున్న 24
యాయెరస్తును సోదరుఁడైనక్వార్తు
వందనంబులు మీకును బలుకుచుండె.

చ. ఇతరులు తొల్లినుండి జనులెల్లను నమ్మికకుం గడున్ విధే 25
యతగలవార కానటు రహస్యముగా మునుపుండి యిప్పుడం
చితగతి నెల్లడిం దనరఁజేసినమర్మము నిత్యదేవు శా
సితముగతిం బ్రవక్తల విశిష్టపువ్రాతల దారి నుల్లస
ద్గతి దనరారఁగాఁ దెలుపఁగాఁబడియున్నది వారికెంతయున్

గీ. ఇట్టిమర్మంబునను గమియించి యున్న 26
నాసువార్త విధంబుగ యేసుక్రీస్తు
విషయ మైనట్టి ప్రకటన విధముగాను
నురుతరంబుగ మిము స్థిరపరచుటకును.

క. బలవంతుఁడద్వితీయో। జ్వలవిజ్ఞానుండునైన సర్వేశునకుం 27
గలుగుంగావుత మహిమం। బలయేసుక్రీస్తుదారి ననిశము నామేన్

సమాప్తము.

MANORAMA FRESS, RAJAHMUNDRY.

HOLY BIBLE IN TELUGU POETRY.

బైబిలు పద్యకావ్యము.

మత్తయి సువార్త పద్యకావ్యము	0—4—0
మార్కు సువార్త	0—4—0
లూకా సువార్త	0—4—0
యోహాను సువార్త	0—4—0
అపొస్తలుల కార్యములు	0—4—0
[illegible]	0—2—0
గలతీయులు	0—0—6
నీతివాక్యరత్నావళి (Sermon on the mount)	0—0—6
క్రైస్తవమత సారాంశము	0—0—3
[illegible]	0—0—6
[illegible] (నాటకము)	0—4—0
An ode to Dr. Kugler	0—1—0
The Inner Doctrines of Christianity	0—8—0
The Power of Christ	0—2—0

ఇతర గ్రంథములు.

[illegible]	0—6—0
ఆధునిక [illegible] గీతములు	1—0—0
[illegible] (నవల)	0—2—0
[illegible] గ్రంథకర్త [illegible] [illegible] గ్రంథములు	0—2—0

దొరకు స్థలము.

[illegible]

[illegible] రాజమండ్రి

END OF
TITLE